# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*




[redacted]

JULY1992

[redacted]




JULY 1992

# SWARNA JEWELERS

*Dealers in*

## 22 Kt/24 Kt Jewelry & Gold

* Bangles
* Chains
* Rings
* Necklaces
* Coins
* Bars
* Kadas
* Chains
* Laxmi & Ganesh Coins
* Corals & Jades
* Silverware

* ALSO DIAMONDS & DIAMOND JEWELRY BY ORDER

invite you to their new show room at

284 Queen Anne Road
Teaneck, NJ 07666

11 AM to 7 PM EVERYDAY EXCEPT TUESDAY

**Phone: (201) 836-8802**
**Fax: (201) 836-4640**

Latest Designs
Excellent Workmanship
Reasonable Prices
Guaranteed Quality

Directions: **From Route 80 East & NJ Turnpike North:** Take exit 70 and follow 70B for Teaneck - Turn left at third light onto Queen Anne Road. **From Route 4:** Take exit for Queen Anne Road. **From NY City:** GW Bridge to Route 80 local and exit 70. Left on 1st light and left on third light onto Queen Anne Road.

*We also specialize in Mail Order & Exhibition Sales*
Krishna Rao & Jayabharahi Korapati

# అమ్మపాట

— షేక్ సిరాజుద్దీన్

పోస్టాఫీసునుండి నడుచుకుంటూ ఇంటి ముఖం పట్టాను. నాలో నేనే ఏవో ఆలోచించుకొంటూ నడుస్తున్నాను.

"హలో ఎక్కడ్నుంచి" అట్నుంచి వస్తున్న నా ఫ్రెండ్ ఒకడు.

"పోస్టాఫీసు కెళ్ళి వస్తున్నానోయ్"

"విశేషాలేమిటి" అంటూ, పిచ్చాపాటి రోడ్డు మీదే ఓ అయిదు నిమిషాలు చర్చించుకుని, అతని దగ్గర్నుంచి సెలవు తీసుకొని, మళ్ళీ ఇంటి వైపు నడవడం ప్రారంభించాను.

అడుగులు వడివడిగా పడ్తున్నాయి.

మళ్లీ ఊహలకందని విషయాలేమిటో ఆలోచిస్తూ నడుస్తున్నాను.

ఇంతలో ఏదో ఆకస్మిక శక్తి నాకు తెలియకుండానే నన్నాపేసింది. ఎవరో బలవంతంగా వెనక్కు లాగుతున్నట్లుంది.

వేస్తున్న అడుగు వెనక్కి లాగుతుంటే బలాన్నంతా కూడదీసుకుని, ముందుకు అడుగువేయబోయాను. అది నావల్ల కాలేదు.

నేను నా పరిజ్ఞానంలో కొచ్చేటప్పటికి తెలిసింది. ఆ పక్కింట్లోంచి ఏదో పాట వినిపిస్తూంది.

ఆ... అవును... అదే... జోలపాట!

ప్రతి తల్లి తన శిశువు కోసం చిన్నప్పుడు ఆర్తిగా, ప్రేమతో... పాడే పాట నిజంగా అదే!

"...... ...... ......
జో అచ్యుతానందా, జోజో ముకుందా...,
లాలి పరమానందా, రామ గోవిందా...,
జో... జో...... ...... ......
...... ...... ...... ......

ఎంత తియ్యగా వుందా గొంతు!

మళ్ళీ, మళ్ళీ వినాలన్పించేలా వుంది!

ఆ శిశువు జన్మతః అదృష్టవంతుడు.

అవును, నిజంగానే అదృష్ట వంతుడు.

నా కాళ్ళు ఆ ఇంట్లోకి దారి తీశాయి. ఒక్కసారి ఆలోచించాను.

'ఆ ఇల్లు ఎవరిదీ అని'

'ఆ, అన్నయ్య స్నేహితుడు, శేఖర్ వాళ్ళ ఇల్లు'

'వాళ్ళు ఎందుకొచ్చారు అంటే ఏమని సమాధానం చెప్పాలి?'

నా మనస్సు ప్రశ్నించింది.

'శేఖర్ కోసం వచ్చామందాము'మనుకొని గేటు తీసుకుని లోపలికి నడిచాను.

ద్వారానికి అడ్డంగా కర్టెను వ్రేలాడుతుంది.

తలుపులు తెరిచే వున్నాయనుకొంటాను.

కర్టెనులోంచి లోపలి ఆకారాలు లీలగా కనిపిస్తున్నాయి.

'ఓ చిన్ని బాబు, ఓ బుల్లి ఉయ్యాలలో పడుకోబెట్టి వున్నట్టు నా మనస్సు ధ్రువపరిచింది.

జోలపాట మాత్రం అమృత వర్షంలా కురుస్తూనే వుంది.

నేను యే తెలియని తన్మయత్వంలోనో తేలిపోతున్నాను. డోర్ బెల్ నొక్కబోయాను.

'ఆ... ఆ... వద్దు' మనస్సు వాపోయింది.

'డోర్ బెల్ విన్పిస్తే, ఆ పాట పాడే ఆమె పాట ఆపేయ వచ్చేమోనని క్షోభిస్తూ పలికింది.

ఔనంటూ ఆ కార్యక్రమం విరమించుకుని, మెల్లగా కర్టెను తొలగించి లోపలికి తొంగి చూశాను.

ఆ మాతృమూర్తికోసం నా కళ్ళు వెదికాయి. ఆమె కన్పించలేదు. పాట మాత్రం వినిపిస్తూనే వుంది.

ఇంతలో ఎదురుగా కనిపించిన దృశ్యం చూసి కొయ్యబారిపోయాను. నోటమాట రావడంలేదు. భూమి బ్రద్దలైపోతున్నట్లు అనిపించింది. నా కళ్ళు నాకు కనిపించడం లేదు. కారణం నా కళ్ళకు ఆ దృశ్యానికి మధ్య నీటి పొర అడ్డుంది.

నా కళ్ళు వర్షిస్తున్నాయ్.

ఇప్పుడు నాకు జోలపాట విన్పించడంలేదు. కేవలం ఆ బాబు ఏడుపు మాత్రమే వినిపిస్తూంది.

'ఛీ! ఇదేనా తల్లి ప్రేమ?'

'ఈ తల్లేనా తన బాబుకోసం అమృతగానం చేస్తుంది?'

'ఈ బాబునేనా నేను అదృష్టవంతుడిగా భావించింది?'

'కేవలం ఓ టేపు రికార్డరు శబ్దం వినేనా నాలోని మూగమనస్సు ఆమెను గొప్ప తల్లిగా భావించింది?'

'ఈ తల్లులు ఎంత సుఖ జీవులైపోయారు?'

'ఔను, నిజంగానే ఈ తల్లి తన బిడ్డపై వాస్తవిక ప్రేమను చూపించలేదు.

–'కాదు, కాదు –

'చూపించజాలదు' నా మనస్సు ఊరట కల్గేలా అనుకొని ఆ ఇంటి ఆవరణ నుంచి దూరంగా అడుగులు వేయసాగాను.

అక్కడ్నుంచే కాదు... అపవిత్రమైన తల్లి ప్రేమ నుంచి కూడా... అంతేకాదు... కల్మషమైన ఆ మాతృ సంస్కృతి నుండి కూడా... దూరంగా... ఇంకెంతో దూరంగా...





Great Gift Idea: For every religious gold coin you buy from us, we will donate some money to TANA or TFAS - Your Choice.







# తెలుగు జ్యోతి

***************************

సంపుటి: 9 జూలై 1992 సంచిక: 7

***************************

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)

P. O. Box 11104, New Brunswick, NJ 08906.

తెలుగు కళా సమితి



**Board of Trustees**
**1992 & 1993**

*President*
Dr. Murty P. Bhavaraju
1061 Vail Road
Parsippany, NJ 07054
P: (201) 334-4586
F: (201) 334-9086

*Vice President*
Mrs. Nirmala Kocherlakota
(908) 805-0674

*Secretary*
Dr. K. V. Rao
47-07, Burling St
Flushing, NY 11355
(718) 886-4647

*Treasurer*
Mr. Satyam Srikonda
(201) 423-4444

**Committees**

*Annual Events*
Dr. Sanyasiraju Kalidindi
(908) 463-1066

*Membership Services*
Mr. Venkata N. Meka
(201) 947-0910

*Special Programs*
Dr. K. Srinivasa Rao
(212) 792-6210

*Community Affairs*
Mr. Krishnamraju Vegesna
(201) 316-2546

*Youth Activities*
Mrs. Kalpana Chamarti
(201) 473-0798

**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
P: (908) 463-0876
F: (908) 463-1221


'పక్షి'
చిత్రకారుడు:

ఎస్. తిరుమలరావు
విజయవాడ

## మామాట

జూలై 3,4,5 వ తేదీలలో న్యూయార్క్, వాషింగ్టన్‌లలో జరిగిన తెలుగు సభలకు సుమారు ఆరువేలమంది తెలుగులు పాల్గొన్నారని వినికిడి. ఆంధ్రదేశమునుండి పలువురి ప్రముఖుల రాక రాజకీయ, సాంఘిక, సాంస్కృతిక, వాణిజ్య, వ్యాపార సంబంధమైన కార్యక్రమాలు జరిగాయి. యువజనులకని ప్రత్యేక కార్యక్రమాలు — అయితే యువతంతా హాలులో ఉండకుండా బయటే తిరుగుతూండడం, తెలుగు అనే మాట అసలు ఉందా అనే విధంగా ప్రవర్తించడం చూస్తుంటే ఈ కార్యక్రమాల నిర్వహణలో చాలా మార్పులు చేయవలననిపిస్తోంది. మన సంస్కృతి మన యువతకు తెలియజెప్పాలనుకుంటే, ముందు చిన్నతనం నుండీ యిండ్లలోనే వాళ్ళకు నేర్పించడం మొదలెట్టాలి. ముందు పెద్దలే తెలుగులో మాట్లాడడం, తెలుగులో ఆలోచించడం, తెలుగులో ప్రవర్తించడం మొదలెట్టాలి. అంతే కానీ, మూడునెలలకోసారి తెలుగు కార్యక్రమాలకు తీసుకెళ్తే చాలు వాళ్ళు తెలుగువాళ్ళవుతారు, మన సంస్కృతి అలవడుతుంది అనుకుంటే అది కల్ల. వాళ్ళందరూ యిక్కడ పెరుగుతున్నారు కాబట్టే, యిక్కడి అలవాట్లే వాళ్ళకు వంటబడుతాయి. తమకు తెలిసిన వాళ్ళతో తప్ప వాళ్ళు క్రొత్తవాళ్ళతో స్నేహం చేయరు. మనం అలాకాదు. తెలుగువాడు అని తెలిసినప్పుడు, పుట్టుపూర్వోత్తరాలన్నీ అడిగి, ఎలాగో ఒకలాగ ఏదో చుట్టరికం కలుపుకొని, మా ఊరికొచ్చినప్పుడు మా యింటికి వచ్చివెళ్ళండి అనడం చాలసార్లు జరుగుతుంది. పదిమందితో కలిసి ఉండడం, పదిమందితో ఉన్నదాంట్లో పాలుపంచుకోవడం మన సంస్కృతికి ప్రతీకలు. మరో ఊరికి వెళ్ళినప్పుడు, టెలిఫోన్ బుక్‌లో 'రావు' ల పేర్లను వెతికి, వాళ్ళను పిలిచి, మాట్లాడి, వీలుంటే వాళ్ళ యిళ్ళకు వెళ్ళి స్నేహం చేసుకోవడం మన యిళ్ళకు రమ్మని ఆహ్వానించడం ఎన్నిసార్లు జరుగలేదు! అలా చేసుకోబట్టే ఈ మహాసభలను నిర్వహించుకోగలుగుతున్నాం. అదే యిక్కడి వాళ్ళవుతే, ముందు తాము ఆ తరువాతే యితరులు. 'స్వంతలాభం కొంతమానుక పరుల కోసం పాటుపడవోయ్' అని, ప్రతి ఒక్కరూ యితరులకని కొంత త్యాగం చెయ్యాలి అనేది వారికి తెలియజెప్పాలి. సంపద లేనప్పుడు కూడా ఒకరికొకరి సహాయంతో మనం నివసించవచ్చు అనే దానిని మనం మన పిల్లలకు బోధించాలి. ఈ విషయం యిక్కడి స్కూళ్ళల్లో చెప్పరు. ధనమూలమే యిక్కడి వ్యవహారమంతా. అది లేనప్పుడు యిక్కడి సమాజంలో జీవనం నడపడం కష్టం. ఇవన్నీ వద్దనుకుంటే, మన కార్యక్రమాలలో ఒక్క సోషల్ ఆక్టివిటీ కే ప్రాముఖ్యమిచ్చి మిగతావాటినన్నింటిని రద్దుచేయవచ్చుగా. మీ ఆలోచనలేమిటి?

ఇట్లు,

మీ నేస్తం, కిడాంబి రఘునాథ్.

## విషయ సూచిక


1. అమ్మపాట.... కథ...షేక్ సిరాజుద్దీన్ .................... 3
2. మామాట.............................................. 4
3. From the President.. ............................. 5
4. ఉత్తరాలు ............................................ 5
5. హైదరాబాదు లేఖ...ముదిగొండ శివప్రసాద్ .............. 7
6. ప్రాచీనకవితావైభవం...ముదిగొండ శివప్రసాద్ ............ 7
7. ఆంగీరస....గేయం....వేమూరి వేంకట రామనాథము ......... 9
8. ఆలోచించు ఒక్క క్షణం...గేయం...నన్నపనేని రాజకుమారి..... 9
9. కొన్ని కన్నీళ్ళు కొందరికే..కథ..మల్లాది .................. 11
10. Answer to question of the month...KV Rao ....... 11
11. 20 questions of the month...Prabha Maruvada..12,13
12. అమెరికాలో....కథ...పిప్పళ్ళ సూర్యప్రకాశరావు ...... 15,16,17
13. డేంజరస్ లవ్..కథ...చెరువు ఆంజనేయశాస్త్రి.............. 17
14. మా జ్యోతి..గేయం...రాజ్యలక్ష్మి రంగారావు .............. 19
15. నిన్నటి బంగారం..గేయం...పి.వి.జి ...................... 19
16. సృష్టి.....పాట....కనకప్రసాద్ .......................... 19
17. ప్రకృతి...గేయం...చలపతి మానికొండ .................... 19
18. నేను ఈనాటి దాన్ని...గేయం...జయప్రభ .................. 19
19. జీవితం..గేయం....ధనికొండ వెంకటేశ్వరి .................. 19
20. టైంబాంబ్...గేయం..................................... 19
21. నెహ్రూ..వ్యాసం..................................... 20,21
22. ఆదర్శనగరి...పద్యకవిత...శేషం సుప్రసన్నాచార్యులు......... 21
23. అభయమీయరాదా...పాట....మంత్రవాది శ్రీరామమూర్తి...... 21
24. Matrimonials ...................................... 23
25. చదువుకున్న మనిషి...కథ...హాసన్ ..................... 25
26. ఉసురు....కథ...వసుంధర ................ 29,31,33,35
27. Application Form .................................. 37



**EDITORIAL COMMITEE:** **Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V. R. Chary, Mr. Venkaiah Dama, Dr. Ben Gupta, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K. V. Rao, Mr. Srinivasa Rao, Dr. P. Venugopala Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.**


================================


ADVERTISEMENT DONATIONS:

Inside Full Page: $300, Half Page: $175, Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December.


********************************************

**FROM THE PRESIDENT.....**

Dear Members/Guests:

I was very proud when I was introduced to some out-of-towners in a wedding we attended recently and was recognized by them as the TFAS President. Some of them are our members who read Telugu Jyothi regularly, and the others have heard of TFAS and our magazine. I am pleased to inform you that our membership is slowly growing outside the NY-NJ metropolitan area. We have 350 Life Members, 140 Annual Members, and 27 Advertisers. We also send a few complementary Telugu Jyothi issues to potential members.

As I mentioned in the June issue, we are working on some future programs but still are not ready to make any announcements yet. We are working on a possible cultural program tour and also expecting other programs during the summer.

We want to explore the youth and community activity needs through area meetings. An interesting idea suggested was that any of you can take the lead and invite a group of members and friends from your area on a weekend afternoon and discuss the issues over "coffee plus.." Please let me know the date and time so that we can have TFAS represented at the meeting. If you can decide the date in advance, you may send a note to the Telugu Jyothi editor to announce it in the magazine. You can lead the meeting or request a friend to lead, take some notes on the ideas generated and send them to me. You may concentrate on community issues in general, or on youth issues only. To start with, we have the following meeting:

Parsippany, New Jersey
July 25, 1992 1:30-4:00 PM
Community issues in general
RSVP Krishnamraju 201-316-2546, or
Bharati 201-334-4586.

**Hope to see you at one of these area meetings!**

**Murty P. Bhavaraju**
**President-TFAS**

Note: The following members didnot give us their fowarding addresses. We would appreciate it if any of you who know them can give us their addresses: **Rao V. Gollapudi, Vijaya Gopal Kotha, Katta, Kanti Oruganti, K.P. Naidu, and Rallabandi Sankaram.**

---

News Flash:

To Parvathi & Raghavendra Ponnaluri a baby boy "Pranav" on June 18, 1992. Congratulations!

## ఉత్తరాలు

డాక్టరు శ్రీనివాసరావుగారికి,

నమస్కారాలు. మీరు దయతో పంపిన తెలుగుజ్యోతి నూరవసంచిక కాపీ సకాలంలో చేరినది. తెలుగు గడ్డకు దూరంలో వున్నారు. తెలుగులో యింత సర్వాంగసుందరంగా పత్రికను ప్రచురించగలిగారు. పద్దశ్రమను రఘునాథ్‌గారి సంపాదకీయంద్వారా తెలుసుకోగలిగాను. ఆంధ్రుల చరిత్రలో ముఖ్యఘట్టాలు, పందప్రశ్నలూ, జవాబులు ప్రత్యేక ఆకర్షణ. కనకప్రసాద్ గారి "అమెరికా తెలుగువాళ్ళు" చదివి చాలా మంచి విషయాలు తెలుసుకోగలిగాను. మీ కృషి యెన్నతగ్గది. మేము గర్వించతగ్గది.

చుట్టపుచూపుగా నేను అమెరికా గురించి, అమెరికాలో నున్న తెలుగువాళ్ళకోసం రాయటం హాస్యాస్పదంగా వుంటుందనుకుంటున్నాను. ఆగష్టు మొదటివారంలో విశాఖపట్నం చేరాక 'తెలుగు జ్యోతి'కి చిన్నకథను పంపుతాను.

తెలుగు కళా సమితి సభ్యులందరికీ నా నమస్కారాలందజెయ్యండి. ఉంటాను.

భవదీయుడు,
బలివాడ కాంతారావు
Austin, TX

సంపాదకులు రఘునాథ్‌గార్కి,
నమస్కారం!
మొన్ననే జూన్ తెలుగు జ్యోతి అందింది.
సంపాదకీయం – మనమాట – చాలా చక్కగా వుంది. సరియైన సమయానికి వచ్చింది.
మీరు వ్రాసింది నూటికి నూరుపాళ్ళు నిజం. జరుగుతున్న – మన కళ్ళ ఎదుటనే – సత్యం!
బోధాత్మకంగా వుంది!
మన జనాలు చదవాలి. ప్రతియొక్కరూ – వాళ్ళు సగానికి సగమైన అర్థం చేసుకుంటే చాలు... క్రొత్తగా వచ్చిన తెలుగూసుకు తెలుగురాదు. పాతవాళ్ళు తెలుగుమాట్లాడటం మర్చిపోయారు – కాదు నామోషి! ఏం చేద్దాం! మీరు యిలాంటి సంపాదకీయాలు సమృద్ధిగా వ్రాయాలని కోరుతూ...మిమ్మల్ని మరీ మరీ అభినందిస్తున్నాను.

– భూపాళం సురేంద్రనాథ్ గుప్తా
Dallas, TX

జూన్ నెల 'విజయశ్రీ' గారి రచన 'మహాస్వప్నం' చాలా బావుంది. 'తెలుగు జ్యోతి'కి ఆంధ్రప్రదేశ్ నుండి వెలువడే ఏ సాహిత్య పత్రికతోనైనా సరితూగగలిగే శక్తి ఇటువంటి రచనలవలన వస్తుంది. మా తెలుగు సాహిత్యం, మా తెలుగు కవులు గొప్ప అని చెప్పుకోవడం మినహా మాలాంటివారికి తెలిసినవి తక్కువే. 'విజయశ్రీ' గారి రచనల వలన తెలుసుకోగలమని ఆశిస్తాను.

–శ్రీనివాసరావు
Bronx, NY

జూన్‌నెల మామాట ఎంతో నిజంగా ఉంది. మేమెన్నో రోజులనుండి అనుకుంటున్నదే మీరు వ్రాశారు. ఇది చూసైనా కొందరిలో మార్పు వస్తుందనుకుందాము.

–పేరి కమలాకర్
Edison, NJ

**LAKSHMI VADAPALLI, M.D.**

Board Certified in Internal Medicine

*** SPECIALIZING IN DIABETES ***

New Patients Always Welcomed

Accept Co-Med, Medicare, Pru-Care, Healthways

**(908) 821-0873**

**1950 Highway 27**
**North Brunswick, NJ 08902**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available

**TINT OF GOLD, CO.**
**Woodbridge, New Jersey**

(From the family of
Mangalagiri Seetharamaiah
Jewelers
Visakhapatnam, A.P. India)

Offering

CORAL BEADS
CORAL ROSES
JADE LEAVES

Wholesale & Retail Enquiries
Welcome
Mail Orders Accepted
Will beat ANY PRICE

**Please call**
**(908) 855-0813**
**Evenings & Weekends**

**Sari Emporium**
**&**
**Sona Jewellers**

A Unique Sari, Fabric, Gold &
Gold Ornament Store

16 Marconi Avenue
1341 Corner of Oak Tree Road
Iselin, NJ 08830
(908) 283-4768

Exit 131 off Garden State Parkway - Left at light - First left - Right at the light - Two blocks and make a left and find the store in the shopping center.

**T. RAPOOR, M.D.**

Diplomate American Board of Pediatrics

**PEDIATRICS & ADOLESCENT MEDICINE**

(908) 238-6982
By Appointment

Parlin Center
777 Washington Rd.
Parlin, NJ 08859

# హైదరాబాదు లేఖ - జూలై 1992

ఎండాకాలంపోయి జూన్‌మాసంలో ఆంధ్రప్రదేశ్‌లో వానలు ప్రారంభమైనాయి. మామిడిపండ్లజోరు తగ్గి నేరేడుపండ్లు వీధులలోకి వచ్చాయి. ఉబ్బసంవ్యాధి పీడితులకు చార్మినార్‌వద్ద చేపమందు మృగశిరకార్తెనాడు మింగించారు. మళ్ళీ విద్యాసంవత్సరం ప్రారంభమైంది. ఇటీవల కొన్ని ఉపఎన్నికలు జరిగాయి. రాయలసీమలోని ఆళ్ళగడ్డ నియోజకవర్గంలో తెలుగుదేశం గెలిచింది. హైదరాబాదు సనత్‌నగర్‌లో కాంగ్రెసు గెలిచింది. హిమాయత్‌నగర్‌లో బి.జె.పి. గెలిచింది. రాష్ట్ర రాజకీయాలపై ఈ ఎన్నికలు ప్రభావాన్ని చూపగలవు. కొత్త ప్రెసిడెంట్ ఎన్నికలకు సన్నాహాలు మొదలైనాయి. ఈ సంచిక చేరేసరికి ఫలితాలు తెలియవచ్చు. అంతర్జాతీయ తెలుగు రచయితల సమాఖ్య "ఇట్యా" అనే సంస్థను ఆంధ్రభూమి సంపాదకులు సి.కనకాంబరరాజుగారు ప్రారంభించారు. తెలుగురచయితల మధ్య అంతర్జాతీయ అవగాహన పెంపొందించటం వారి రచనలు ముద్రించటం దీని లక్ష్యం. ముఖ్యమంత్రి ఈ సంస్థ ప్రారంభోత్సవకార్యక్రమంలో పాల్గొన్నారు. ఆచార్య సి. నారాయణరెడ్డిగారు మాట్లాడుతూ అమెరికాలోని తెలుగుపిల్లలకు తెలుగు నేర్పే పాఠ్యగ్రంథాలు, ఆడియో, వీడియోలు అందించి, తెలుగుభాషను వారు మరచిపోకుండా ఉండే నిమిత్తం చేస్తున్న ప్రయత్నాలను వివరించారు.

కళారంగానికివస్తే ఆర్థికంగా సినిమాలకు బాగానష్టం వస్తున్నది. గత ఆరునెలలలోను పదహారుకోట్లరూపాయలు కోల్పోయారు. టీవీలు ఇందుకు ప్రధానకారణం. ఎన్.టి.రామారావుగారు "సమ్రాట్ అశోక" చిత్రం కళాత్మకంగాతీసినా ఆర్థికవిజయం సాధించలేకపోయింది. అందులో ఆయన అశోకునిగా, చాణక్యునిగా అభినయించారు. డెబ్భైఏళ్ళ ఈ మహానటుడు పాతికేళ్ళ వాణీ విశ్వనాథ్‌తో స్టెప్స్‌వేయడం ఇందులోని ప్రత్యేకత!

అన్నమాచార్యవారి ట్రస్ట్‌వారి ఆధ్వర్యంలో ఒక సాంస్కృతిక బృందం హైదరాబాదునుండి జర్మనీకి నెలరోజులపర్యటనకు వెళ్ళింది. అన్నమాచార్య జయంతి ఉత్సవాలు రాష్ట్రంలో వైభవోపేతంగా జరిగాయి. .........(జూన్ 16, 1992)

జూన్, జూలైలలో వానలు కురుస్తున్నాయి. రోడ్లన్నీ జలమయమై ట్రాఫిక్ ఎక్కడికక్కడ ఆగిపోతున్నది. వీధుల్లో నేరేడుపండ్లు, మొక్కజొన్న కంకులు విరివిగా కనిపిస్తున్నాయి. (నేరేడుపండ్లు తింటే కడుపులోని వెంట్రుకలను కూడా అరిగించే శక్తి కలుగుతుందట.) హుస్సేన్‌సాగర్‌లో మునిగిన అతిపెద్ద బుద్ధవిగ్రహం పైకి తీశారు. కాని దానిని ఇంకా ప్రతిష్ఠించలేదు. రవీంద్రభారతి రిపేర్ చేశారు. కొత్త హంగులు సంతరించుకొని మళ్ళీ కళకళలాడుతున్నది. వెంపటి చిన్నసత్యం శిష్యురాండ్రు 'నృత్యవిభావరి' సమర్పించి ప్రేక్షకులను అలరించారు. హైదరాబాదులో ప్రభుత్వంవారు నిర్వహించిన పౌరాణిక పద్యనాటకాలపోటీలు వైభవోపేతంగా జరిగాయి. సాంస్కృతిక వ్యవహారాలశాఖ జె.కిషన్‌రావు నేతృత్వంలో మంచిమంచి కార్యక్రమాలకు రూపకల్పన చేస్తున్నది. సి. నారాయణరెడ్డిగారు తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతిగా పదవీవిరమణ చేశారు. ఆరుద్రగారు అనారోగ్యంనుండి కోలుకున్నారు. ప్రముఖకవి గోపాలచక్రవర్తిగారికి సన్మానసభ జరిగింది. నేను రచించిన "శ్రావణి" చారిత్రకనవల ఆవిష్కరణోత్సవం జరిగింది. శాలివాహనయుగకర్త గౌతమీపుత్రశాతకర్ణికథ ఇందులో వివరింపబడింది. ఇక రాజకీయరంగానికి వస్తే రాష్ట్రపతి పదవికి కాంగ్రెసు తరఫున శ్రీ శంకర్‌దయాళ్‌శర్మను నిలబెట్టగా ప్రతిపక్షాలు శ్రీ స్వెల్‌ను అభ్యర్థిగా నిలబెట్టాయి. పాకిస్తాన్ భారతదేశం మీద క్షణక్షణానికీ కయ్యానికి కాలుదువ్వుతున్నది. మన దౌత్యవేత్తలను కొట్టి హింసించి దేశబహిష్కరణ చేసింది. షేర్‌మార్కెట్ కుంభకోణంలో హర్షద్ మెహతా అనే బ్రోకరును అరెస్టుచేసి ఆయన ఆస్తులు జప్తుచేశారు. ఇందులో దాదాపు మూడువేలకోట్లరూపాయలకు పైగా మోసాలు జరిగినట్లు జానకీరామన్‌కమిటీ తన నివేదికలో పేర్కొన్నది. సి.ఐ.బి. దర్యాప్తు జరుగుతున్నది. తిరుపతిలడ్డు ధర నాలుగునుండి అయిదురూపాయలకు పెంచారు. పాలధర లీటరు ఏడున్నర రూపాయలు చేశారు. ప్రముఖకవి జంధ్యాలపాపయ్యశాస్త్రిగారు (కరుణశ్రీ) గుంటూరులో అస్తమించారు. ప్రముఖగాయకుడు ఎం.ఎస్. రామారావు, దర్శకుడు శ్రీ తాతినేని ప్రకాశరావు గారలు కూడా మరణించారు. గుంటూరుకు సమీపంలోని తాడికొండలో సుప్రసిద్ధ విద్యావేత్త శ్రీ గోగినేని కనకయ్యగారి సప్తతి ఉత్సవం చాలా వైభవోపేతంగా జరిగింది. తెలంగాణాలో ఏడడుగులా నాలుగుఅంగుళాల ఎత్తుగల గట్టయ్య అనే యువకుడు, ప్రపంచంలో ఎత్తైనవారిలో రెండవవాడుగా వార్తలలోకి వచ్చాడు. ఆంధ్రప్రదేశ్‌లో అతివాదసంస్థ పీపుల్స్‌వార్ గ్రూపును, దాని అనుబంధసంస్థలను ప్రభుత్వం నిషేధించింది. శ్రీలంకలో ఎల్.టి.టి.ఇ., పంజాబ్‌లో భింద్రన్‌వాలా టైగర్‌ఫోర్సులు హింసాత్మక చర్యలు ప్రతిరోజూ జరుపుతూనేవున్నారు. తెలుగు చలనచిత్రాలల్లోహింసనూ, అశ్లీలాన్ని సహించేదిలేదని టి. సుబ్బరామిరెడ్డిగారు హెచ్చరించారు. కానీ, గత కొంతకాలంగా తెలుగు చిత్రాలస్థాయి బాగా పడిపోయింది. అక్కినేని నాగేశ్వరరావుగారి కుమారుడు నాగార్జున అమల అనే తారను వివాహం చేసుకున్నాడు. వాణిశ్రీ పెద్దతరహా వేషాలల్లో, దాదాపు పదేళ్ళ తరువాత మళ్ళీ తెరమీద కన్పడుతున్నది. ఇవీ ఈ నెల విశేషాలు.

ఈ విశేషాలు చదివిన తర్వాత దీనికి ఎవరైనా ప్రతిస్పందించి మీ అభిప్రాయాలు నాకు గానీ తెలుగు జ్యోతి సంపాదకులకు గానీ వ్రాస్తే తప్పక స్వీకరిస్తాము. హైదరాబాదు లేఖలో ఏయే అంశాలు ఇంకా చోటుచేసుకుంటే మీకు ప్రయోజనకరంగా వుంటుందో కూడా సూచించండి. అందాకా సెలవు.

— మీ ముదిగొండ శివప్రసాద్ —జూలై 3, 1992.

చారిత్రక నవలా చక్రవర్తి
2-2-647/132B, Central Excise Colony
Hyderabad - 500 013, A.P. INDIA.

ప్రాచీనకవితా వైభవం — గాథాసప్తశతి

## పచ్చల హారం

"చిలుకల పిండు
వాలింది భూమికి
గగనేందిర గళసీమనుండి జారిన
కెంపుల పచ్చల మణిహారంలా"

గాథాసప్తశతి: 1–75 ప్రాకృతకవి: తెలియదు
తెలుగు అనువాదం: ముదిగొండ శివప్రసాద్

పల్లెటూళ్ళలో చిలుకలు ఒక్కసారి గుంపుగా వాలుతాయి. అవి ఆకాశం మీదినుండి అర్ధచంద్రాకారంలో దిగుతాయి. దానిని చూచి కవి అంటున్నాడు " గగనలక్ష్మి గళసీమనుండి జారిన కెంపులు (ఎర్రముక్కులు) పొదిగిన పచ్చలహారంలా ఈ చిలుకలబారు వుంది" అని.

This page is donated by the Law Office of
**Elizabeth Anne Lamb**
277 Broadway, Suite 1308,
Corner of Chambers St. & Broadway
New York, NY
**Tel: (212) 385-0222,**
**Fax: (212) 766-0077**

**Independent Travel Services**

Prabha Maruvada

1111 Independence Court
West Lawn, PA 19609
(215) 670-2668
Fax No: (215) 670-9115

**BURGdORff**
REALTORS

**TRIVENI GURIKAR, CRS, GRI**
SALES ASSOCIATE
NJAR MILLION DOLLAR SALES CLUB 1990
EVENINGS: (201) 335-0118

176 ROUTE 46 ■ DENVILLE, NJ 07834
(201) 625-9300 Fax: (201) 625-8255

# Rajeshwer Rao Kokkirala D.D.S.,

Cosmetic & General Dentistry

1418 Wythe Place
Bronx, NY 10452

(Near Grand Conc. & 171th Street)

**Tel:** **(212) 681-8901**
**Tel: Eve:** **(914) 268-4920**

## రచనకు మీ చందా పంపించారా?




వివరాలకు:
మురళి చందూరి
191 Fairfield Dr.
Claremont, CA 91711
(714) 625-5810

విడిప్రతి: 5 డాలర్లు సం చందా: 50 డాలర్లు

More people count on
Metropolitan in more ways,

Life* - Health*- Disability* - IRA's
Home - Auto - Umbrella - Annuities
Retirement & Tax deferred Investments
Mortgage protection - Education
Survivorship (Estate tax saver)
*** Group plans also available**

For professional and dependable services
call today

## Chetan Wattamwar

Off: (516) 775-8444 ext 33
(718) 347-0110 ext 33
Beeper: (718) 670-9273

GET MET. IT PAYS.

**Metropolitan Life**
AND AFFILIATED COMPANIES

Metropolitan Life Insurance Co. New York, NY
Metropolitan property & Casuality Co., Warwick, RI.

## ఆంగీరస

ఆదియు నంతము లేని యు
గాది సముచ్ఛయము బాట కనుపండువుగా
మేదిని నడుగిడు మమ్మ ప్ర
మోదైక శుభాంగి, రస సముజ్జ్వలితాంగీ.

కవితలు క్రొంగ్రొత్తలు లే
జివుళ్ళు సిద్ధాంతి వరులచే పంచాంగ
శ్రవణమ్ములు వాసంతో
త్సవ కోలాహలము దశదిశల్ నీ కొరకై.

చిరునవ్వులు క్షణికమ్ములు
కురిపించెడి యీ ప్రసూన గుచ్ఛము వెనుకన్
వెరపున దాగిన ఆశల
విరుపుల కురిపించుమీ నవీనార్ద్రసుధల్.

చిలిపిగ నామని సంజల
కులికెడు కోయిలల కంఠకోమల రుతిలో
మెలివడిన వగపు టూర్పుల
పలికించుము స్నిగ్ధ నవ విపంచీ స్వరముల్.

నీ రాకకు నాందిగ మా
భారత రథనేమి తీరు వలయోన్ముఖమై
మారె, పురోగమ నాశా
స్ఫోరక రోచిస్సు వీ యుషోంగన నిండెన్.

విరివిగ మనస్థితముల్లై
పొరలెడు న్యూనతల పొగరు మును కనినావా,
అరువది యేండ్లకు పూర్వము
భరతావనిలోన నీదు పర్యటనములో?

ఒక లేశమైన నిందలి
వికృతి తొలంగించగలవె విధిగతమో నీ
దొకయేట్టిదైన యేలిక,
కకుబంతము లల్లు చరిత కందము పుటగా?

ఆంగీరస సాఖ్య, సార్థక
సంగతి ఖని వీవు, నీ విచక్షణలో భూ
రంగము తీరిచి దిద్దుమ
శృంగారవనమ్ము భంగి శ్రీముఖ హితమై.

— ఆచార్య వేమూరి వేంకట రామనాధము

*Piscataway, NJ*

(శ్రీ రామనాధము గారు గత 15 సంవత్సరములుగా మనకని ప్రత్యేకముగా ఉగాది నాహ్వానిస్తూ కవితలు వ్రాస్తూవున్నారు. ఈ సంవత్సరము విదేశములో ఉండడం వల్ల సమయానికి ఈ గేయాలందలేదు. ఆనవాయితీ తప్పకూడదనే ఉద్దేశ్యముతో అడగగానే వ్రాసి యిచ్చారు. పాఠకులు ఆనందిస్తారనే అనుకుంటున్నాము .............................కి.ర.)

బ్రిటిష్ జర్నలిస్టు ఇంటర్వ్యూ చేస్తూ "ప్రకృతి ఆహారం తింటూ, నాచురోపతి అవలింబిస్తే ఏం జరుగుతుందేమ్టి?" అని తిరస్కారభావంతో అడుగుతుంటే "సహజమైన చావు!" అని సర్దార్ వల్లభాయి పటేల్ జవాబిచ్చి, మరో ప్రశ్నకు ఆస్కారం లేకుండా చేశాడు.

## ఆలోచించు ఒక్క క్షణం

ఆవేశాన్ని అణుచుకో, ఆలోచనని పెంచుకో
కత్తిపట్టిన కసాయివాడా
బరిసెనెత్తిన బరితెగించిన వాడా
మనసున్న మానవులం మనం
మానవత్వమున్న మనుషులం
మనిషిని మనిషే చంపుకుంటే అది నీచం
పచ్చినెత్తురు త్రాగే నోరులేని జంతువు కన్నా హీనం

ఆవేశాన్ని.....

పొరుగువాడు ఆపదలో వుంటే ఆదుకునేవాడు మానవుడు
తోటివాడిని హతమార్చేవాడు దానవుడు
ఓ తల్లి కడుపు చీల్చుకు పుట్టావు నీవు
మరోతల్లి కడుపు కోతకు కారకుడవు నీవు
ఓ ఇల్లాలికి భాగస్వామివి నీవు
మరో ఇల్లాలి మాంగల్యాన్ని త్రెంచుతున్నావు
చిన్నబిడ్డలకు కన్నతండ్రివి నీవు

ఆవేశాన్ని.....

ఖూనీకోరుగా క్రూరంగా ఎందరినో బలిగొంటే
ఖాకీలాఠీలకు, కటకటాలకు, తూటాలకు బలికావలసిందే
చట్టం నిన్ను శిక్షిస్తుంది, సమాజం నిన్ను నిలదీస్తుంది
సంఘం నిన్ను వెలివేస్తుంది, నీ వాళ్ళకు నిన్ను దూరం చేస్తుంది
అందుకే ఆలోచించు ఒక్క క్షణం
నిన్ను నీవే రక్షించుకుంటావు మరుక్షణం.

ఆవేశాన్ని.....

— శ్రీమతి నన్నపనేని రాజకుమారి

*Hyderabad, AP*

(శ్రీమతి రాజకుమారిగారు ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ శాసనసభలో చీఫ్‌విప్. మన జ్యోతికని ప్రత్యేకంగా ఈ కవిత పంపించారు. తె.క.స. తరపున వారికి కృతజ్ఞతలు. .............................కి.ర.)



# *The Fastest Way For Your Savings To Grow...*

# STATE BANK OF INDIA

## Earn highest interest

We pay the highest interest rates allowed by law on money deposited in India. No bank can pay higher rates on Foreign Currency Non-Resident (FCNR) or Non-Resident External (NRE Rupee) accounts.

## Multi-Currency option

FCNR deposits are available in a choice of 4 currencies - US Dollars, British Pounds, Deutsche Marks and Japanese Yen.

## Foreign Currency (Ordinary Non-Repatriable) Deposit Scheme

5-year dollar denominated FCNR deposits repayable in non-repatriable rupees are available with attractive features such as high interest rate and the facility of gifting.

## Fast, efficient service

You are a valued customer at SBI, not an account number on a computer screen. Our employees give you fast, efficient service with up-to-date account information. Deposit your money in India and get personal banking service with all the benefits of modern banking technology. Our computerized services are spreading in India to continually improve our services for you.

## It's easy to bank with SBI

Open and operate your accounts by mail. Or call us toll free to get current interest and exchange rates, account application forms or for information about your personal banking needs.

## Branches where you need them

When you bank with India, it is not good enough to have branches only in Calcutta, Bombay, Delhi and Madras. Your choice is not restricted to these 4 centers. You can choose from a wide choice of branches where you can open accounts.

## You can benefit by banking with SBI

* No income, wealth or gift tax in India
* Low minimum balances; Low service charges for various services
* FCNR and NRE deposits are fully repatriable in dollars

CALL TOLL-FREE 1-800-227-4309
(for deposit schemes)

**STATE BANK OF INDIA** where your money grows fast

**NEW YORK:** 460 PARK AVE. (57th St.) New York, NY 10022
1-800-227-4309/1-212-735-9600
42-08 Main Street, Flushing, NY 11355 - 1-718-445-3900
**CHICAGO:** 19 South LaSalle Street, Suite 200, Chicago, IL 60603 • 1-800-621-1299/1-312-621-1200
**WASHINGTON:** 2001 Pennsylvania Avenue, Suite 625, Washington DC 20006 • 1-202-223-5579
**(CALIFORNIA SUBSIDIARY)**
**LOS ANGELES:** 707 Wilshire Blvd., 19th Floor, Suite 1995, Los Angeles, CA 90017 • 1-213-623-7250
**ARTESIA:** 17127 Pioneer Boulevard, Suite A, Artesia, CA 90701 • 1-213-865-5009



# కొన్ని కన్నీళ్ళు కొందరికే

## మల్లాది వెంకటకృష్ణమూర్తి

రిక్షా కిష్టయ్యకి చాలా కోరికలున్నాయి. రిక్షా అతని ఇంటి పేరు కాదు. వృత్తి రీత్యా. అతను విజయవాడలో రిక్షా లాగుతుంటాడు కాబట్టి అంతా రిక్షా కిష్టయ్య అంటుంటారు.

అతని కున్న చాలా కోరికల్లో ఒకటి కొండకి వెళ్ళి రావడం. కొండ అంటే కనకదుర్గ కొండకో, తిరుపతి కొండకో కాదు. శబరిమలై కొండకి. అనేక మంది మాల వేసుకుని, నల్లటి బట్టలు కట్టుకొని, నిష్ఠగా వుండి శబరి మలైకి వెళ్ళి రావడం అతనికి తెలుసు. మాల వేసుకున్న వారెవరైనా తన రిక్షా ఎక్కితే చాలు వాళ్ళని అడిగేవాడు శబరిమలై గురించి. ఓ వ్యక్తి సాయంత్రం జరిగే అయ్యప్ప పూజకి పిలిచాడు. కిష్టయ్య పూజకి వెళ్ళాడు. అందరూ భక్తిపారవశ్యంగా 'స్వామియే శరణం, శరణం అయ్యప్ప' అంటూ భజన చేయడం చూశాక అనిపించింది, తనూ మాల వేసుకుని కొండకి వెళ్ళి రావాలని.

ఓ పెద్ద మనిషి దగ్గర దీక్ష తీసుకుని మాల వేసుకున్నాడు. నల్లచొక్కా, నల్లలుంగీ ధరించ సాగాడు. నుదుట ఎర్రటి కుంకం బొట్టుతో నల్లబట్టల్లోని కిష్టయ్యని చూసి చెప్పింది అతని భార్య:

"అచ్చం స్వర్గలోకం బయట గేటు తెరవబోయే ముందు క్యూలోవున్న పుణ్యాత్ముడిలా వున్నావ్."

నవ్వాడు కిష్టయ్య. రిక్షా తీసుకుని బయటకి వచ్చాడు. రిక్షావాడు అయ్యప్ప బట్టల్లో వుండడంతో చాలా మంది ఆశ్చర్యంగా చూడడం గమనించాడు కిష్టయ్య. మనసులో నవ్వుకున్నాడు. 'రిక్షా లాగే వాడికి మాత్రం భక్తి వుండదా? వీళ్ళకెందుకింత ఆశ్చర్యం?' అనుకున్నాడు.

ఒకరిద్దరు పేసెంజర్లు అడిగారు అనుమానంగా:

"అయ్యప్పమాల వేసుకున్నావా?"

"అవును దొరా" చెప్పాడు కిష్టయ్య.

"కొండకి వెళ్ళి రావాలంటే చాలా ఖర్చవుతుందిగా. మన రాష్ట్రం కూడా కాదాయే."

"ఆ వివరాలన్నీ తెలుసుకున్నాను దొర. చిట్టి కడుతున్నాను. ఆ డబ్బుతో వెళ్ళొస్తాను."

మొదటి రోజు సరిగ్గా బేరాలు తగల్లేదు కిష్టయ్యకి.

రిక్షా కిరాయి పోను నాలుగు రూపాయిలు మాత్రమే మిగిలాయి.

"ఇదేందిరా? మాలేసుకున్నాక కిరాయి తగ్గింది?" అడిగింది అతని భార్య.

"ఏమోనే. స్టేషన్‌లో గంట పైనే నిలబడ్డాను. ఎవరూ రాలేదు" చెప్పాడు బాధగా.

మర్నాడు రిక్షా కిష్టయ్య బస్‌స్టేండ్ బయట నిలబడ్డాడు. మిగతా రిక్షావాళ్ళకి బేరాలు తగలసాగాయి కాని అతనికి బేరాల్లేవు.

చివరికి అతని ఒక్క రిక్షానే మిగిలింది. రిక్షా కోసం సామానుతో నిలబడ్డ అతని దగ్గరకి వెళ్ళి అడిగాడు కిష్టయ్య.

"రిక్షా కావాలా బాబు?"

"వద్దు."

"ఎక్కడికి వెళ్ళాలండి?" అడిగాడు మళ్ళీ.

"ఎక్కడికీ లేదు."

ఇంకో రిక్షా వచ్చాక దాన్లో ఎక్కుతున్న అతన్ని చూసి అడిగాడు కిష్టయ్య బాధగా.

"ఏం దొరా? నా రిక్షా ఎందుకు ఎక్కాల్లేక పోయిందో కాస్తంత చెప్తారా?"

"నువు మాల వేసుకున్నావు కదరా. అయ్యప్ప దీక్షలో వున్నవాడు తొక్కుతుంటే నేనెలా కూర్చోగలను? కళ్ళు పోవూ."

ఆ మాటలతో కిష్టయ్య కళ్ళు తెరచుకున్నాయి. తనకి క్రితం రోజు, ఆ రోజు బేరాలు తగలక పోవడానికి కారణం అర్థం అయింది.

మర్నాడు పుదయం కిష్టయ్య అయ్యప్ప స్వామి ఫోటోకి భక్తిగా దణ్ణం పెట్టి చెప్పాడు కళ్ళ నీళ్ళతో:

"స్వామీ, నీ మీద భక్తి లేక కాదు. భుక్తి గడవాలని దీక్ష విరమించాను. చచ్చేలోగా ఏదో రోజు నీ కొండకి వచ్చి నిన్ను చూసే వరం ఇవ్వు స్వామీ."

ఖాకీ రంగు నిక్కరు, తెల్ల చొక్కాతో రిక్షా తొక్కుకెళ్తున్న తన భర్తని చూసి చిన్నగా నిట్టూర్చింది రిక్షా కిష్టయ్య భార్య. ●



*June 1992 Question of the Month*

*Q: Where is the oldest road in South America?*

*A: It is in Peru, built by Incas.*

*July 1992 Question of the Month.* — *K.V. Rao*

*Q: Where and who started sale of hot dogs on a commercial basis?*

*(Answer in the next month's issue.)*

# TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

Youth forum June, 1992 Prabha Maruvada

In this forum, Telugu Jyothi publishes 22 interesting question on one subject and provides answers in the form of **FILL THE BLANKS.** The answer will given in the next month's issue.
This month's subject is **ANIMALS AND THEIR ANALYSIS.**

The Science of dealing with animals, their structure and functions, is called **Zoology**. Although it is easy to see Bear as an animal and pine tree as a plant. Yet some smaller animals and Plants are not members, obviously of their respective kingdoms. Most animals can be distinguished by movements, and some by Scientists.

1. The method to distinquish one to another is to do analyze food habits, study habitats, but the most important factor of animal's analysis is
_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _.
2. Animals, who eat grasses, leaves, twigs, succulent plants, or other vegetation are called _ _ _ _ _ _ _ _ _.
3. Some water plants that swim, are freely as animals do, are called _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _, are like green plants in a through process of photosynthetic that they capture energy from sunlight, and use chemicals disolved in water as food.
4. Animals, who eat flesh of other animals are called
_ _ _ _ _ _ _ _ _ _.
5. Animals,who feed on dead animals are called themselves as
_ _ _ _ _ _ _ _ _ _.
6. Animals, who eat both animal and vegetation are called
_ _ _ _ _ _ _ _ _ _.
7. Those, who form a beneficial partnership with animals of some other kind of similar partnetship with living plant are called _ _ _ _ _ _ _ _ _. And those animals, who benefit equally with the above kind of relationship, are called _ _ _ _ _ _ _ _ _ _ _ _.
8. Some animals are harmless, unless they have become numerous, are called _ _ _ _ _ _ _ _ _ _ _ _.
9. Oceans are home of greatest variety of animals. They swim weakly through the Phyto Plankton, and feeding on them anything and everything. The larger ones so called,
_ _ _ _ _ _ _ _.
10. Many inhabitants of dark ocean depths are scavengers, dependent on materials that sinks from the surface, with a few are predators. Some of them produce their own light, are called _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _.
11. Many animals' life is found near the shores, where the sea weed are larger and more plentiful, because the water is rich in minerals, washed from land, are called
_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _.
12. In some places, the ocean whether flowing or still, contains fewer dissolved minerals. They reduce the amount of light penetrating of plant food, available to animals. This causes water level changes rapidly, freezes over night, reduce

available Oxygen greatly and creating frogs and turtles to hibernate are called

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _.

13. System of naming animals by specific names was developed in 1758 by a swedish Physician and naturalist, he was:

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _.

14. Species, is a group of creatures, that can interbreed with a complete fertility. Several species may be included in a _ _ _ _ _ _. They are very similar in structure, i.e., Mule. This process is called _ _ _ _ _ _ _ of what two animals;

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _.

15. All animals reproduce faster than is necessary to maintain a stable _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _.

16. The scientific study of animals with information carefully arranged, began with works, by a Greek Physician and naturalist, so called 'father of Zoology' was;

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _,(336-323 BC).

17. In 1916, Scientist called _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _, presented his theory of a gene, nature of genetic code, in terms of Molecular structure of _ _ _, in Chromosomes.

18. In 1929 K. Lohmann, discovered the carrier of Energy in living systems, called _ _ _.

19. 1937, a scientist accounted for citric acid cycle in Mitochrondia of each cell as it carries on respiration using Oxygen and producing _ _ _. His name was

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _.

20. _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ animals could not have existed until Oxygen was present.

21. Since the _ _ _ _ _ _ _ _ _ _ age began 550 million years ago, when animals reach a size and firmness of body, that made the fossils possible.

22. All animals have become specialized in structure and function. Some have become too specialized to survive a change in environment, are called _ _ _ _ _ _ _ _ _ _ _ _. They became extinct with the advent of _ _ _ age?

---

**ANSWER TO LAST MONTH'S QUIZ** (JUNE 1992)



# DAMA VENKAIAH ASSOCIATES



TAXES, INSURANCE & PENSION SERVICES
(T.I.P.S)
ESTATE TAXES TOO

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654, (908) 463-1220

Seminars on Taxes, Insurance, Pension & Estate Taxes
CALL FOR CONVENIENT LOCATIONS

# A half century of low cost

**20-year dividend histories**
**Whole life, Male age 35, Issues 1921-1970**

| Year: | Ranked first: | NML rank: |
|---|---|---|
| 1941 | Metropolitan | 2 |
| **1942** | **Northwestern Mutual** | 1 |
| **1943** | **Northwestern Mutual** | 1 |
| **1944** | **Northwestern Mutual** | 1 |
| **1945** | **Northwestern Mutual** | 1 |
| 1946 | Mutual Life Assurance, Canada | 2 |
| **1947** | **Northwestern Mutual** | 1 |
| 1948 | Teachers Insurance & Annuity | 2 |
| 1949 | Mutual Life Assurance, Canada | 2 |
| 1950 | Mutual Life Assurance, Canada | 2 |
| 1951 | Mutual Life Assurance, Canada | 2 |
| 1952 | Mutual Life Assurance, Canada | 2 |
| 1953 | Mutual Life Assurance, Canada | 3 |
| 1954 | Great West, Canada (non-par) | 3 |
| 1955 | Manufacturers (non-par) | 4 |
| 1956 | Metropolitan | 2 |
| 1957 | Metropolitan | 2 |
| **1958** | **Northwestern Mutual** | 1 |
| 1959 | Metropolitan | 3 |
| 1960 | Metropolitan | 2 |
| 1961 | Metropolitan | 2 |
| **1962** | **Northwestern Mutual** | 1 |
| **1963** | **Northwestern Mutual** | 1 |
| 1964 | New York Life | 2 |
| 1965 | Mutual of New York | 7 |
| 1966 | Mutual of New York | 7 |
| 1967 | John Hancock | 3 |
| 1968 | John Hancock | 2 |
| 1969 | John Hancock | 2 |
| **1970** | **Northwestern Mutual** | 1 |
| **1971** | **Northwestern Mutual** | 1 |
| **1972** | **Northwestern Mutual** | 1 |
| **1973** | **Northwestern Mutual** | 1 |
| **1974** | **Northwestern Mutual** | 1 |
| **1975** | **Northwestern Mutual** | 1 |
| **1976** | **Northwestern Mutual** | 1 |
| **1977** | **Northwestern Mutual** | 1 |
| **1978** | **Northwestern Mutual** | 1 |
| **1979** | **Northwestern Mutual** | 1 |
| **1980** | **Northwestern Mutual** | 1 |
| **1981** | **Northwestern Mutual** | 1 |
| **1982** | **Northwestern Mutual** | 1 |
| **1983** | **Northwestern Mutual** | 1 |
| **1984** | **Northwestern Mutual** | 1 |
| **1985** | **Northwestern Mutual** | 1 |
| **1986** | **Northwestern Mutual** | 1 |
| **1987** | **Northwestern Mutual** | 1 |
| **1988** | **Northwestern Mutual** | 1 |
| 1989 | State Farm | 2 |
| **1990** | **Northwestern Mutual** | 1 |

**Source: Best's Review, Best's Flitcraft Compend**

With Best's first study using historical 20-year interest-adjusted cost indexes in 1973, Northwestern began an unprecedented 16 consecutive first-place rankings.

But what happened before Best's 20-year actual histories using interest-adjusted cost indexes?

Northwestern Mutual's Actuarial Department, compiled an independent study of policies issued as far back as 1921 — 50 years of 20-year dividend histories. Included were companies ranked among the current top 25 in assets, among them several companies issuing nonparticipating policies. Their research shows 28 first-place rankings by Northwestern in the last 50 years.

Companies ranking first with the lowest 20-year interest-adjusted surrender cost index since 1941 are:

| Company | 1st-place rankings |
|---|---|
| Northwestern Mutual | 28 |
| Metropolitan | 6 |
| Mutual Life Assurance, Canada | 6 |
| John Hancock | 3 |
| Mutual of New York | 2 |
| Great West Life, Canada | 1 |
| New York Life | 1 |
| Teacher's Insurance & Annuity | 1 |
| Manufacturers | 1 |
| State Farm | 1 |

**Northwestern Mutual Life®**

The Quiet Company® Where actions speak louder than words.

# అమెరికాలో

# తెలుగు కుటుంబరావు - ఆంధ్ర సినీ సంస్కృతి

- విప్పుళ్ళ సూర్యప్రకాశరావు

అమెరికాకి వచ్చిన తర్వాత పిల్లలు, పెళ్ళాం బొత్తిగా చెడిపోయారని పిస్తుంది అపుడపుడు కుటుంబరావుకి. నా హీరోకి మీరు ఏపేరైనా పెట్టుకోండి ఫరవాలేదు. నేను కుటుంబరావు (కు.రావు.) అని ఎందుకు అంటున్నానంటే అమెరికాలో పదేళ్ళపాటు వుంటూ కూడా, తెలుగు భార్యతోనే కాపురంచేస్తూ, తెలుగు పిల్లల్ని భరిస్తున్న మామంచివాడు నా హీరో అని చెప్పడంకోసం. ఈ మధ్యనే అతనికి ఎదురుతిరుగుతున్న పెళ్ళాం, పిల్లలమీద వుడుకుమోత్తనంగావుంది. ఛఛ పరిస్థితులు మారేటట్టు కనిపించడంలేదు. ఒక్కోసారి అతగాడికి కోపం విపరీతంగా వచ్చేసి అర్జంటుగా యిక్కడనుంచి యిండియాకి జెండా ఎత్తేయలనిపిస్తుంది.ఎంచక్కా ఆంధ్రాలో ఇంటిదగ్గరుంటే తనకంతా రంగరంగ వైభోగమే. పెళ్ళాంచేత కాళ్ళు పట్టించుకోవచ్చు. కొడుకుచేత, కూతురుచేత సేవలు చేయించుకోవచ్చు.

"అమ్మాయి కాస్త మంచినీళ్ళివ్వు, ఒరేయ్ అబ్బీ కాగితం పడిపోయింది కాస్తతీసిస్తావు." అనొచ్చు. అదే తన అమ్మానాన్న దగ్గరుంటే యిక చెప్పక్కర్లేదు. పిల్లలు పెళ్ళాం కుక్కిన పేనుల్లావుంటారు. అప్పుడు వీళ్ళందర్నీ కసితీరా "ఎక్కడవచ్చార్రా?" అని కూడా తిట్టేయవచ్చు. అదే అలా అని ఈ అమెరికాలో అంటే తనని వీళ్ళు చంపేస్తారేమోకూడా! ఇంతలో తండ్రి గుర్తొచ్చాడు. ముసలోడు నిజంగా గట్టివిండం అని తండ్రిని పొగుడుకున్నాడు కు.రావు. అమెరికాకు వచ్చినా తండ్రి అందరిచేత సేవలు చేయించుకుని, తిట్లు తిట్టి మరీవెళ్ళిపోయేడు యిండియా.

అయినా అమెరికన్ వాతావరణం పెళ్ళాం పిల్లలకు మరింతస్వేచ్ఛనిచ్చింది. ఛ ఛ అమెరికన్లకు కూడా బుద్ధిలేదు. బొత్తిగా పిల్లలు, పెళ్ళాలకు బుద్ధి చెప్పనందుకు వాళ్ళమీద కోప్పడిపోయాడు. వాళ్ళేంచేస్తారు పాపం? ఎంతమంది పెళ్ళాలో ఎంతమంది పిల్లలో!. జాకేసుకున్నాడు తనలో. పక్కయింట్లోవున్న పీటరు విన్నాడేమోనని నాలుక్కరుచుకున్నాడు కూడా కు.రావు. తను తండ్రికి సేవలు చేసాడు. న్యాయంగా ఆలోచిస్తే తనకు తన పిల్లలు సేవలు చెయ్యాలి. ఇండియాలో వుంటే వీళ్ళు తప్పక తనకు సేవలు చేసేవాళ్ళు. వీళ్ళందర్నీ అమెరికాకి తీసుకువచ్చి ఆ సేవల చాన్సుకాస్తా పోగొట్టేసుకున్నాడనిపిస్తుంది తనకు. తెలుగుపేపర్లు, పుస్తకాలు తెప్పించుకునో, పురాణాల్ని తెలుగులో చదివినిపించో, తెలుగు సినిమాలు చూపించో వీళ్ళను నయాన్న భయాన్న దారిలోకి తీసుకురాకపోతే యిహ తనపని హుళక్కనని అనుకున్నాడు.

********* ********** ********* *****

తెలుగుసినిమాని వీడియోలో కు.రావు. సకుటుంబంగా చూస్తున్నాడు. ఇంతలో పక్కింటి అమెరికన్ స్నేహితుడు, పీటరు కుటుంబంతో సహా కూడా వచ్చాడు. కష్టపడి వందమైళ్ళు కార్లోవెళ్ళి తీసుకువచ్చాడు మిత్రుడి గోవిందరావు దగ్గర. వేడివేడిగా ఆంధ్రానుంచి అపుడే దిగాయి ఆ సినిమలూ.ఆంధ్రాలో ఆసినిమాలకి టిక్కట్లు దొరక్క కొట్టుకు చచ్చిపోతున్నారట. దేశం (ఇండియా) వెళ్ళిన పెళ్ళాం ఆరోజే వచ్చింది పాపం గోవిందరావుకి.

"వెధవా!

ఆ మాత్రం అర్థంచేసుకోవురా. నేను ఆవురావురుమంటూ పెళ్ళాంకోసం ఎదురుచూస్తుంటే ముహూర్తంపెట్టినట్టు నువ్వు ఈరోజే తగలడాలా.. రెండ్రోజులు ఆగితే నేనే తెచ్చి యిస్తానా! తెలుగు వీడియోకేసెట్లు" అనికూడా హామీ యిచ్చాడు గోవిందరావు. అయినా ఆగలేదు కుటుంబరావు. పెళ్ళయిపాతికేళ్ళయినా వెధవకి పెళ్ళాం మీద మోజు పోలేదు అని కసిగా విసుక్కుని అర్జంటుగా గోవిందరావుంటి కెళ్ళి తెలుగు కేసెట్లు పట్టుకొచ్చి, బలవంతంగా కుటుంబాన్ని కూర్చోబెట్టి తెలుగు సినిమాని చూపిస్తున్నాడు కు.రావు.

అంతకుముందే ప్లాన్లువేసుకున్నాడు. బాత్‌రూమ్‌వంకతో ఎక్కడెక్కడ వీడియోని 'పాజ్'లో పెట్టాలో కూడా నిర్ణయించుకున్నాడు. తెలుగు సినిమా అన్న తర్వాత ఎక్కడోచోట మొగుడుగాడు పెళ్ళాం చెంప చెళ్ళుమనిపించకపోడు.అపుడు ఎక్కువసేపు'పాజ్'లో పెట్టాలి.

యింకా -

హీరోయిన్ "నేను మీ చరణదాసిని.మీ పాదాలచెంత నాకింత చోటివ్వండి!" అన్న చోటల్లా-

తల్లిదండ్రుల కాళ్ళు ఒత్తుతున్న కొడుకూ,కూతుళ్ళ షాట్లు వచ్చినప్పుడల్లా -

'పాజ్'లోపెట్టాలి అనుకున్నాడు.

కాని యింతలో -

"అబ్బో ఎంత కమ్మగావుందిరో నీదెబ్బ ఆహా ఓహో ఆహా ఓహో ........"

అంటూ హీరోయిన్ మైకంతో కళ్ళు మూసుకుని ఒళ్ళంతా తిమ్మిరెక్కినట్టు గడ్డిమీద దొగపొర్లుతోంది.

"అహః నీయమ్మ అహః నీఅబ్బ...ఒహో నీయమ్మ ఒహోని అబ్బ" అంటూ పాట సాగుతూనేవుంది.

"డాడీ వాట్ డజిట్‌మీన్ కమ్మగా.......దెబ్బ "అడిగింది చిన్నారి కు.రావు రెండో కూతురు - పారూ వురఫ్ పార్వతి. బిక్కచచ్చిపోయాడు కు.రావు. తండ్రి మాట్లాడక పోయేటప్పటికి "మమ్మీ నువ్వయినా చెప్పు" అంది తల్లిని కుదుపుతూ.

"దెబ్బ అంటే యిది" అని ఒక్కటేసిందిసుగుణ. ఆ దెబ్బ తనకే తగిలినట్లు బాధపడిపోయింది ఆంధ్రానుంచి కొత్తగావచ్చిన కు.రావు అత్తగారు. వెర్రిమని ఏడవడం ప్రారంభించింది పసిపిల్ల. పిల్లకి కావాలనే తనపేరుపెట్టుకుని కసికొద్దీ పిల్లను కూతురు బాదుతుందని ఆంధ్రాఅత్త (ఆ.అత్త) గారి అనుమానం. అదే అల్లుడైతే మరీ బాధపడిపోతుందావిడ. అత్త కోపం దుత్తమీద చూపించినట్టు, అల్లుడు అపుడపుడూ తన పేరు పెట్టుకున్న పిల్లను కొడుతూ తన మీద కోపం తీర్చుకుంటున్నాడేమోనని ఆ.అత్తకు తీరని సందేహం.

"అదికాదు" అంది పదిహేనేళ్ళ హేమ. ఏదో అర్థమైనట్టుగా అదోలా నవ్వింది కూడా ముసిముసిగా. అమెరికాలో పెంగ పదిహేనేళ్ళ కూతురికి అది అర్థమైపోయిందని కాదు బాధ. తెలుగులోకూడా పచ్చిశృంగారం అర్థమైపోయిందని ఆయిల్లాలి బాధ. దానికి తోడు ఎదుగుతున్న కూతురికి తెలుగు సంస్కృతి గురించి గొప్పగా చెప్పి ఆడపిల్లలు అక్కడలా నడుచుకోవాలని చెపుతూంది తను యిపుడిపుడే. అమ్మా యిదేనా అక్కడనుంచి నేర్చుకోవాలి అన్నట్టుగా ఎదిగిన తనకూతురు ముసిముసిగా నవ్వుతుంటే ఆ నవ్వులు ములుకులుగా గుచ్చుకుంటున్నాయి సుగుణకు.

కేసెట్ మార్చాడు కు.రావు.

"లేపమంటావా నన్నులేపమంటావా..... " అని గట్టిగా అరుస్తూ తొడలనాట్యంచేస్తూ ఓచిన్నారి నెమ్మదిగా 'నిద్దుర లేపమంటావా' అంది ఆరోచరణంలో. జుగుప్స కలిగించేలా వుంది ఆ నృత్యం.

"లేపడంఅంటే ఏమిటమ్మా" అంది కు.రావు చిన్నారి.

"నోర్మూసుకుని చూడు" కోపంగా అన్నాడు కు.రావు.

ఆ.అత్త, సుగుణ ఏదో సర్దిచెప్పబోయారు.

"వద్దు ఆపేయండి." అన్నాడు కు.రావు. ఆ అరుపులో నిస్సహాయత, విసుగు కూడావున్నాయి.

కు.రావు అత్తగారు సినిమాలు మొదలవకముందు పక్కింటిపీటరు కుటుంబాన్ని ఆంధ్రసంస్కృతి గురించి ఊదరగొట్టి వదిలిపెట్టింది.

"ఇన్ ఆంధ్రా బాయ్ ఆర్ గరల్ నోమారేజ్ నోటచ్" అంది అంతకు ముందే. ఆవిడర్థం ఏమిటంటే పెళ్ళికానిదే పిల్లా పిల్లాడు అసలు ముట్టుకోరని. ఆవిడ మాటలు ముందు అర్థంకాని మేరీ-పీటరు పెళ్ళాం- నోరెళ్ళబెట్టింది. అపుడు మేరీచెయ్యిపట్టుకుని "నోమేరేజ్ నో టచ్" అంది మళ్ళీ ఆ.అత్త కళ్ళు అదోలాతిప్పుతూ.

"ఓ దట్ టచ్ "అని ముసిముసిగా నవ్వింది మేరీ. మూడోరీల్లో సైడ్ హీరోయిన్ కడుపుతో కనిపించింది.

"డిడ్‌దే మేరీ ? "అంది మేరీ.

తలిదండ్రులు ఒప్పుకోరు కాబట్టి నెలతప్పిపోయిందని చెప్పి ఒప్పించారట అని సర్దిచెప్పిందావిడ.

మరోకేసెట్:

గుర్రాలడెక్కలచప్పుడు.

గుర్రాలమీద కౌబాయ్ డ్రెస్సుల్లో మనుషులు తెలుగులో మాట్లాడుకుంటూవచ్చారు.

అమ్మా మనక్కూడా కౌబాయ్‌లుండేవారా అంది కు.చిన్నారి, పారూ.

"గోపాల దట్ ఈజ్ లార్డ్ శ్రీకృష్ణ ఈజ్ ఎ బిగ్ కవుబాయ్ "అంది ఆంధ్రా అత్త.

కు.రావు, వారి సతీమణి గుటకలు మింగుతున్నారు. ఇంతలో వెనకాల సంగీతంతో సహా కాపీ కొట్టిన కొన్ని హాలివుడ్ దెబ్బలాట దృశ్యాలు కొన్ని కొట్టొస్తున్నట్టు కనిపిస్తున్నాయి. ఇంతలో మేరీకూతురు లిసాకి ఒకపెద్ద ధర్మసందేహం ముంచుకు వచ్చింది. లిసాచూసిన చాలాఅమెరికన్ సినిమాల్లో ఇండియన్స్ వున్నారు.

వాళ్ళని రెడ్ యిండియన్స్ అంటారు. లేదా నేటివ్ యిండియన్స్ అనో లేక అమెరికన్ యిండియన్స్ అనిగాని అంటారు. కాని ఈ ఇండియన్ సినిమాలో ఇండియాలోని భాష మాట్లాడుతూ కవుబాయ్ డ్రెస్సుల్లో కనిపించిన వాళ్ళు ఏజాతివాళ్ళు అన్న అనుమానం పట్టుకు పీకుతోంది. వాళ్ళడాడిని అదే అడిగింది.
"ఆర్ దే ఇండియన్స్?" అడిగింది లీసా.
"యస్" అంది ఆంధ్రాఅత్త కలిగించుకుని.
"బట్ దే ఆర్ టాకింగ్ సమ్‌దర్ లాంగ్వేజ్"
"దే ఆర్ నాట్ నేటివ్ ఇండియన్స్" అన్నాడు పీటరు.

మరో సినిమా:
వెంటనే సీనుమారి ఏమైందో ఏమిటో అప్పటివరకూ సీనుసీనుకి పాటలుపాడుతూ చిరమార్చిన హీరోయిను హీరోతో దెబ్బలాడుతుంది. అంతే పుస్తితాడును పుటుక్కునతెంచి హీరో మొహాన్నకొట్టింది హీరోయిను. మన కు.రావు ఖంగుతిన్నాడు.
ఒకముడి వందసంవత్సరాలు,మూడు ముళ్ళు వెయ్యేళ్ళు త్రీనాట్స్ థవుసెండ్ యియర్స్ అని, ముప్ఫయియేళ్ళ క్రితం తను మెళ్ళో కట్టించుకున్న మంగళసూత్రాన్ని చూపించి అప్పటిదాకా ఆంధ్రాపెళ్ళిళ్ళగురించి ఉపన్యాసందంచిన ఆంధ్రాఅత్తగారు కూడా కుక్కినపేనయిపోయారు. పాపం ఏమాటకామాట చెప్పుకోవాలి సుగుణకూడా కొంచెంసేపు బిత్తరపోయింది. తనూచెప్పిందికూడా పీటర్‌ఫామిలీకి యిండియన్ మారెజెస్‌గురించి చాలాగొప్పగా. చాలాపార్టీలలోయిదేమిటి అని మంగళసూత్రాన్ని అమెరికన్లు అడిగినపుడు భారతస్త్రీ దాన్ని ఎంతపవిత్రంగా చూసుకుంటుందో తను చెప్పింది. వయొసొచ్చినపిల్ల ఎక్కడచెడిపోతుందేమోనని సుగుణకూడా ఈమధ్యనే ఒన్‌మాన్ ఒన్‌వైఫ్ థియరీ గురించి, కూతురికి ఆంధ్రసాంప్రదాయవివాహాల గురించి దాంట్లోవున్న మంచిని గూర్చి నచ్చచెప్పడం మొదలెట్టిందిపుడే. ఇపుడేనా యివన్నీ అన్నట్టు విస్తుపోతూ చూస్తుంది సుగుణ.

మరోకసెట్:
"లవ్‌మీ లవ్‌మీ అండ్ కిస్‌మీ కిస్‌మీ..... ................"అని హీరోయిను హీరో మీదమీద పడుతూ అడుగుతోంది. హీరోమీద పడి దొర్లుతోంది. ఈ దెబ్బతో సినిమాలలో వున్న ఆంధ్ర సంస్కృతి పూర్తిగా ఆ అమెరికన్ ఫామిలీకి అర్థమైపోయింది. కాని ట్రాన్స్‌లేటరు ఆ.అత్తగారు "నో!నో!" అంటూ యేదో చెప్పబోయారు. వెంటనే వీరావేశంతో కుటుంబరావు పెళ్ళాన్ని గదిలోకి లాక్కెళ్ళి కాళ్ళు పట్టుకున్నంత పన్జేసాడు.
"చూడు మళ్ళీ మా అమ్మగారు మొదలెట్టారు అనువాదం. ఇండియన్స్ గురించి చారిత్రసత్యాలను తారుమారుచేసే విధంగా జవాబులిస్తున్న మా అమ్మగార్కి యిదే నాజోహార్లు. అంతటితో ఆగక ఆమె "కిస్‌మీ కిస్‌మీ"ని కిస్‌మిస్ పళ్ళుగానూ, "లవ్‌మీని లవ్‌మీ"ని లవంగాలుగానూ అనువాదంచేసి, ఆంధ్రా అంతా సుగంధద్రవ్యాల మయం అని వర్ణించి, కొలంబస్ అందుకే ఇండియా వెళ్ళబోయాడు అన్న చారిత్రాత్మక సత్యాన్ని అబద్ధాలను కప్పిపుచ్చుకోవడం మా అమ్మగారు జోడించేసారంటే యిక మన పరువు దక్కినట్టే. ఆ "కిస్‌లు లవ్వులు" ఇంగ్లీషని దానికి ట్రాన్స్‌లేషన్ అఖ్ఖర్లేదని చెపుతావా మా అమ్మగార్కి" కాస్త కటువుగానే అన్నాడు కు.రావు.

******* *********

"పిన్నిగార్కి అమెరికా నచ్చిందాండి?" అడిగింది సుమతి ఆ.అత్తగారి గురించి కు.రావుని.
"అమెరికా నచ్చింది. అమెరికా ఇంగ్లీషు నచ్చిందావిడకు. ఇంగ్లీషు వాయించి పడేస్తుందావిడ యిపుడు."
"అంటే?" అర్థంకానట్టు అడిగింది సుగుణ.
"ఏముందమ్మా వచ్చినమర్నాడే నాకోసం ఫోన్‌చేసిందావిడ. సెక్రటరి 'హేంగ్ ఆన్ ఎ సెకండ్ ' అందట కొంచెంఆగండి అని అమెరికన్ పరిభాషలో నీకు తెల్సుకదా.
"నీకెంత ఒళ్ళుపొగరే ఒక్కక్షణంలో నన్ను వురేసుకోమంటావుటే నాకూ యింగ్లీషువచ్చు నీకేకాదు" అని వచ్చీరాని ఇంగ్లీషులో చెడామడా తిట్టేసిందంట మాఅత్తగారు.
అంతెందుకు.
పక్కింటి పీటరు పెళ్ళాం ఓసారి మాఅత్తగారితో ఏవేవో మాటాడి వెళ్ళిపోతూ 'టేక్‌కేర్' అందట. అమెరికన్లు మాట్లాడుకుని వెళ్ళిపోతూ 'టేక్‌కేర్ ' అని అనుకుంటారు అని మా అత్తమ్మగార్కి ఎంతనచ్చచెప్పినా వినిపించుకోవడంలేదు.
అంతే-
"చూసావుటే దానికెంతపొగరే.మనయింటికొచ్చి నన్ను జాగ్రత్త అని వెళ్ళిపోయింది. మళ్ళీరాని చెపుతాను దానిపని" అందమ్మా ఆవిడ.అంతటితో ఆగలేదు. ఇండియానుంచి తెచ్చిన అట్లకాడను ఎక్కడపెట్టేవే అని వెతకడం మొదలెట్టిందావిడ. నేను కంగారుపడి ఎక్కడకాల్చి పక్కింటావిడకు వాతపెడుతుందేమోనని నేనే దాచేసాను." అన్నాడు కు.రావు.
సుమతికి నవ్వాపుకోలేక చెంగు అడ్డంపెట్టుకుని మరీనవ్వుతుంది.
"అమెరికన్ యింగ్లీషు పైత్యం బాగా ఆవిడకు ముదిరిపోయింది. 'శ్రీకృష్ణా-గోపాలా-ఈజ్ ఎ గ్రేట్ కౌబాయ్' అంటూ అమెరికా అంతా లెక్చర్ టూర్‌లు యిస్తారట." అంటూ చాన్స్‌దొరికింది కదా అని (పెళ్ళాం, అత్తగారు అక్కడ లేరు కూడా కదా మరి!) ఆవిడ మీద వీర జోకొకటి పేల్చేసాడు.
ముగ్గురూ పగలబడి నవ్వుకున్నారు.
ఇంతలోలోపల ఫోన్ మోగితే సుమతి లోపలికి వెళ్ళింది.
"అది సరేగాని ఏమిటో యిలా తగలడ్డారు మహానుభావులు?" అడిగాడు గో.రావు.
"ఏడుపు మొహం పెట్టకు. నీఏకాంతానికి భంగంఏర్పడుతుందని నీ గోల. ఎక్కువసేపు వుండములేరా కక్కుర్తి వెధవా." అని తెలుగు విడయోలగోడును వివరించాడు కు.రావు.
అంతావిన్న గో.రావు గొంతు సవరించుకుని యిలా అన్నాడు.
"ఒరేయ్‌నీకేమైనా బుర్రేనది ఏడిసిందా. మొదటితప్పు తెలుగు సినిమా చూపించి పిల్లలకి పెళ్ళానికి బుద్ధిచెప్పాలనుకోవడం. అన్ని తెలుగుసినిమాలు నువ్వు అనుకున్నట్టుగా నీతులతో నిండివుండటంలేదు. అసలు కొన్ని బూతులు నేర్పకుండావుంటే చాలు నీతులునేర్పినంత పుణ్యమని కొందరంటారు. అసలు నువ్వు ఆంధ్రా ఎపుడు తగలడ్డావు? ఒకసారి వెళ్ళిచూడు నీకే తెలుస్తుంది. పంజాబులో గ్రీన్ రివల్యూషన్ అయితే ఆంధ్రాలో బ్లూరివల్యూషన్ అయింది. ఇపుడుఅవుతుందికూడా.
సకుటుంబంగా చూడవల్సిన చిత్రం అనేవారు పూర్వం.అంటే కుటుంబాన్ని తీసుకురా బాబూ ఫరవాలేదూ అని అర్థమన్నమాట. ఇపుడు ముసలోళ్ళుకూడా 'ఆరేసుకోబోయి పారేసుకున్నావన్న' పాటకు హాల్లో ఈలలు వేస్తున్నారు కాబట్టి హాలువాళ్ళు యిపుడు అలారాస్తున్నారని నేను అనుకోను. ఇందులో ఓచిక్కువుంది. విలువలు మారిన మనసమాజంలో ఎడల్ట్ సర్టిఫికెట్ పూర్వంవస్తే అపుడు సినిమాపెద్దలు మనసు కష్టపెట్టుకునేవారు. ఇపుడు రాకపోతే ఆరురేపు సీన్లు పెట్టినా ఎందుకు "ఎ" సర్టిఫికెట్ యివ్వలేదని, తను నష్టపోతానని ప్రొడ్యూసర్ ఎదురుదెబ్బలాటట. చూసే ప్రేక్షకుల అభిరుచి మారినపుడు వాళ్ళుమాత్రఏంచేస్తారులే?
అయినా అమెరికాలో వస్తున్న అన్ని సినిమాలు మంచివా? కాదు. ఇక్కడ యిపుడువస్తున్నవి కూడా కొన్ని దెయ్యాలూ,భూతాలు,పురుగుల సినిమాలు. కంప్యూటర్లు కప్పలు తేళ్ళుగా మారిపోవడం మనంచూస్తున్నాం. వీటికంటే నేనెప్పుడో చూసిన విఠలాచారిగారి సినిమాలు కొన్నికోట్ల రెట్లు నయమని నేనంటాను. ఇంకొన్ని సినిమాలు వట్టిసెక్స్ సినిమాలు. ఇక్కడకూడా సినిమాలు టీవీలు పిల్లలను పాడుచేస్తున్నాయని అని అందరూ విమర్శచేస్తున్నారు. మొన్న స్పేన్ (SPAN) లో- పొలిటికల్ న్యూస్ నెట్‌వర్క్‌లో-
ఓ మంచి ప్రోగ్రాంవచ్చింది. చూసావా? ఆ చర్చలో, సినిమాలు, టీవీలు అమెరికా దేశ సంస్కృతిని పాడుచేస్తున్నాయన్న విమర్శవచ్చింది. దానికి సమాధానంగా ఇక్కడ అమెరికన్ మోషన్ పిక్చర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కాబోలు ఓ చక్కటి మాట చెప్పాడు. టికెట్ అనే బలమైన ఆయుధం ప్రేక్షకుల చేతుల్లో వుంది. అది కొనుక్కోకుండా మాడబ్బాలు మాకు వెంటనే మాకు పంపించవేయమనండి. ఇంకో చిత్రంనేను అలా తీస్తే చెప్పుచ్చుకుని కొట్టమన్నాడు. చెత్తసినిమాలు బాయ్‌కాట్ చేసిన్నాడు మనకు చెత్తసినిమాలు రావు అన్నాడు. చూస్తున్నారు కాబట్టి తీస్తున్నారో లేక తీస్తున్నారు కాబట్టి చూస్తున్నారా అన్నది కూడా చర్చనీయాంశమైన విషయం.
నువ్వు ఈ వారం "ఇండియాఎబ్రాడ్"చూసావా? ఈ సారి మసాలా సినిమాలకు (మాస్ ఎంటర్‌టైన్‌మెంట్ సినిమాలకు?) జాతీయ బహుమతులు యివ్వలేదట. అమెరికాలో కూర్చుని అసలు తెలుగు సినిమా అయితేనే చాలు చూడటాన్కి అనే ఆశపడే చాలామందికి మంచిదా చెడ్డదా ఆ సినిమా అనేది పెద్ద సమస్యగా తోచకపోవచ్చు. నా బోటి తెలుగు పిచ్చివాడికి మరీను. ఇపుడు నీకక్కడ వచ్చిన చిక్కల్లా గొప్పలు చెప్పుకోవడం. మన పురాతన సంస్కృతిచాలా గొప్పదే కాని మన ప్రస్తుత నడవడిలో పురాతన విలువలు ప్రతిబింబించడంలేదు. మన ప్రస్తుత పరిస్థితులను చిత్రీకరించే సినిమాలూ అలానే వుంటున్నాయి. మనం అమెరికాలో కూర్చుని మా తాతలు నేతులు తాగారు మామూతులు వాసనచూడండి అంటే ఈ అమెరికాలో మన మూతులు చ్యూయింగ్ గమ్ కంపు కొడతాయి. మాసినిమాలు చాలా గొప్పవి. మాసినిమాలు మాసంస్కృతికి ప్రతిబింబాలు అని ఎవడునిన్ను

అమెరికాలో ... ముగింపు.

గొప్పలుచెప్పుకోమన్నాడు? అనుభవించువెధవా అనుభవించు. దానికితోడు మన తెలుగుసినిమాలకు నీ ఆంధ్రా అత్తగారు ఆంగ్లానువాదం. వేషుగ్గావుంది." అన్నాడు గోవిందరావు గీతోపదేశంచేస్తున్న శ్రీకృష్ణుడిలా.

"స్వామీ !
అమెరికాలో యిరవై ఏళ్ళుగా వుంటూ కూడా తమరు తెలుగు సినీ నిర్మాణంలో వున్న మర్మాల్ని సునిశతంగా నాకు వినిపించి నా కళ్ళు తెరిపించారు. నా కున్న సినీ (వ్యా) మోహన్ని తొలగించారు. నాకు తెలుగు సినీ జ్ఞానోదయమైంది.
నేను ధన్యుణ్ణి దేవదేవా! నాకిపుడు మహాప్రసాదంగా ఓ వంద పూతరేకులు, ఒకబాటిల్ గోంగూరపచ్చడి, ఒకబాటిల్ ఆవకాయి, మరో బాటిల్ కారంపొడి, ఓ అరబాటిల్ కందిపొడి కొట్టించండి.మా మోర్గానటౌన్ లో వున్నతెలుగు వాళ్ళమంతా మా పేరుచెప్పుకుని, మా సినీగీతోపదేశమహాప్రసాదంగా పంచుకుని మేము చరితార్థులవుతాము." అన్నాడు మోకరిల్లి కు.రావు. క్రింద పడవేసిన తెలుగుకేసెట్లను మళ్ళీ చేత్తో పట్టు కొన్నాడుకూడా కు.రావు!

అలా లేచిన కు.రావుకి-
ఆ లివింగ్‌రూమ్‌లో క్రితంసారి అమెరికా వచ్చిన తెలుగుసినీ నిర్మాతలు, హీరో, హీరోయిన్లతో గో.రావు తీయించుకున్న వివిధసైజుల్లో వున్న ఫొటోలు గిరాగిరా తిరిగి అతనికి మరింత కనువిప్పు కలిగించాయి!
నాటక ఫక్కీలో వున్న ఆ యిద్దరి మిత్రుల్ని చూసి, "మళ్ళీ మొదలెట్టారూ డ్రామాలు. క్రిందటిసారి ఈ వూళ్ళోవున్న తెలుగువాళ్ళకు డిన్నర్లు లంచంగా యిచ్చి నేను, సుగుణ మా పౌరాణిక నాటకాన్ని బలవంతంగా చూపించాము. మానాటకాన్ని చూసినవాళ్ళు ఆ తిన్నతిండి సంవత్సరమైనా యింతవరకూ అరగలేదని కంప్లయింట్లు. మనదసలే అమెరికా తెలుగు. దానికితోడు మీరు వేసింది పౌరాణిక నాటకం. మామీద మీకంత కోపంగావుంటే మమ్మల్ని ఏడిపించేదేదో ఆ సాంఘికం నాటకంతోనే వేయండి?" అని సలహా యిచ్చింది సుమతి.
"వెళ్ళొస్తానా!" అన్నాడు కు.రావు యింక అక్కడ పరువుదక్కదని.
"వెళ్ళు. ఆ తెలుగు కేసెట్లు అక్కడ పెట్టి మరీవెళ్ళు. నా పెళ్ళాం పదివేలమైళ్ళనుంచి తెచ్చిన తెలుగు పచ్చళ్ళు, పొడులు, పూతరేకులు అయిపోయేవరకూ మళ్ళీరాకు.వచ్చావో నీకళ్ళుపోతాయి. వెనక్కుతిరక్కుండా వెళ్ళి కారు స్టార్టుచెయ్యి. ఎడమవైపు తిరిగితే ఇంటర్‌స్టేట్ 79 నార్త్ వస్తుంది. ఓ వందమైళ్ళు అలావెళ్ళి ఎక్సిట్ 55 తీసుకుని, ఐదో నెంబరున్న యిల్లు దగ్గర నీ రథాన్ని ఆపు. తలుపుతీసి నీ కోసం పరితపిస్తున్న యిల్లాలితో భోజనం ఆరగించు. మళ్ళీ నువ్వు ఈ జన్మలో తెలుగు కేసెట్లు అడిగావో నీతల వెయ్యివెక్కలవుతుంది జాగ్రత్త." అని హెచ్చరించాడు గోవిందరావు.
"అలాగేలేరా వేతాళా!" అంటూ కారు స్టార్ట్ చేసాడు కుటుంబరావు.

***************************

# డేంజరస్ లవ్



● చెరువు ఆంజనేయ శాస్త్రి

ఆఫీసు టైం అయిపోగానే వురుకులు పరుగులతో వచ్చి బస్సెక్కుతాడు వినోద్. ఒక్కొక్క రోజు ఒక్కో వస్తువు ఆఫీసు టేబులుమీద మరిచిపోతాడు. బస్సె క్కేప్పుడు బాల్ పాయింట్ పెన్ (ఆఫీసు సప్లయ్ కనుక) రోజుకొకటి పారేస్తాడు. ఎందుకంత పరుగంటే ఆ బస్సులోనే పక్కింటమ్మాయి, అందాల సుందరి, హోస్టు మార్పిడీలు చేసుకున్న మంజు తన ఆఫీసు నుండి వస్తుంది. ఆ బస్సే బృందావనంగా, కాశ్మీర్‌గా వారిద్దరు చూపులతో అనేక పాటలు లోపల్లోపల పాడు కోవడం, రేపటి ప్రోగ్రాం తాలూకు లవ్ లెటర్స్ మార్పిడి, కాళ్ళుతొక్కుకోటాలు, పైన ఇనుప కడ్డీ పట్టుకుని చేతులు మీటుకోవడాల్లాంటి ప్రేమ చర్యలన్నీ చేసుకుంటుంటారు.

మంజు పుట్టిన రోజు వస్తోందని నెల మొదట్లో జీతం రాగానే పర్సు కొట్టేశారని ఇంట్లో అబద్ధం ఆడి వినోద్ విచారంతో భోజనం మానేయడం, అందరూ వూర డించడం, దొంగతనాలమీద, ఆ టెక్నిక్‌మీద చర్చలు చేయడం, ఆ విషయం వినోద్ తల్లితో కాలక్షేపాని కొచ్చిన మంజు తల్లి విని ఆమె కూడా ఓదార్చడం జరిగాయి. అంతేకాక ఆవిడ మంజుకి పెళ్ళి సంబం ధాలు చూస్తున్నట్టు ఒక బాంబువేసి మరీ పోవడం జరిగింది. కాని, పక్క పక్క ఇళ్ళల్లో వుంటున్నా మంజూ, వినోద్‌లు నోరు తెరవడానికి వీల్లేదు. కారణం- మంజు తండ్రి నక్సలైట్లను పట్టే పోలీసాఫీసరు. చండ శాసనుడు.

మంజు పుట్టిన రోజు రానే వచ్చింది. మంజు ఆఫీసు నుంచి పర్మిషన్ తీసుకుని మధ్యాహ్నమే వస్తానని, వినోద్‌ను రమ్మని ఆఫీసు పేరుతో సినిమా గ్రటా చూసి కొంపకు చేరచ్చని చెప్పింది. వినోద్ కొత్త చీరె వగైరా కొని తను ఆఫీసుకు పూర్తిగా లీవుపెట్టి పది గంటల నుంచే బస్‌స్టాప్‌లో ఒంటిగంట కోసం నుంచు న్నాడు. బస్సొచ్చింది. అందులో మంజు కనిపించింది. ప్రాణం లేచొచ్చింది. కోటి రూపాయిల స్మగుల్డు సామాను కొంపకు చేరినట్లుంది. లేడీస్ సీట్లలో మంజు కూచుని వుంది. బస్సు రష్‌గా వుంది. [illegible] నుంచున్నారు జనం.

చీరె, పూలు, స్వీటు పాకెట్లు ఆమె కందించి "ఉంచండి, ప్లీజ్" అని ఆమె ఒళ్ళో పెట్టాడు. "ఎవ్రడా నువ్వు? ఆడపిల్ల ఒళ్ళో నీ సామాను పెడతావా ఫూల్" అని ఒక భుజంగరావు అరిచాడు వెనుక సీట్లోంచి.

"ఫూల్ ఎవరు నువ్వు- నేనేం నీ సర్వెంట్ నను కున్నావా-" అని తిట్టింది మంజు.

వినోద్‌కు మతి పోయింది, తన ప్రియురాలు ఇంత నీచంగా తిరస్కరించిందేమా అని. బస్సులో జనం కామెంట్స్ మొదలెట్టారు. ఎర్రబడ్డ మొహంతో నెక్స్టు స్టాపింగులో దిగేసే ప్రయత్నంలో వున్నాడు వినోద్.

"అంకుల్! నేను వాణ్ణి పోలీసు స్టేషన్‌కు లాక్కెళ్ళి మా ఫాదర్‌కు అప్పచెప్పి వస్తాను, మీరు పదండి" అని భుజంగరావుకు చెప్పి వినోద్ కాలరు పట్టుకుని కిందికి లాగింది మంజు. స్త్రీలు ముందుకొస్తున్నారని బస్సులో స్త్రీజనం పొంగిపోయారు.

వినోద్‌కు అంతా అయోమయంగా వుంది.

బస్సు దిగంగానే వినోద్ చేతికి ఒక ముద్దుపెట్టి "వెరీ సారీ- కాదు- వెరీ హాపీ వినోద్! మా అంకుల్ బస్సులో వున్నాడని అలా చేశాను" అని ఆటో పిలిచి "మెరీనా బీచ్" అన్నది మంజు. ప్రేమ ప్రళయమై ప్రేమామృతమవుతుందని వినోద్‌కి తెలిసింది. ●




***************************

CALL RAO AND UDESHI ASSOCIATES

FOR

LIFE INSURANCE

HEALTH INSURANCE

CHILDREN EDUCATION

DISABILITY INSURANCE

MORTGAGE INSURANCE

CALL RAO AT (908)-238-4458

UDESHI AT (908)-297-5908



FIND OUT WHAT YOU SHOULD KNOW ABOUT MONEY MANAGERS. INCLUDING WHETHER YOU NEED ONE.

Investment decisions have become more complex and more people are looking to improve the return on their investments by seeking the expertise of professional money managers.

But how do you know if you need one? How do you choose the right one? And then how do you monitor their performance?

These questions and many more are answered in Shearson Lehman Brothers' special report on professional portfolio management.

Since 1973, our Consulting Services Division has advised thousands of investors. And referred over $50 billion of their assets to professional portfolio managers.

So if you have a portfolio of $50,000 to $50 million, call for our valuable new report.

SHEARSON LEHMAN BROTHERS

AMERICAN EXPRESS

CALL: 1 (800) 457-5646

FOR OUR SPEC[illegible]PORT ON MONEY MANAGERS

Member SIPC ©1990 Shearson Lehman Brothers Inc.

## మా జ్యోతి

(శ్రీయుతులు రఘునాథ్ గార్కి,
... మీరు పంపిన తెలుగు జ్యోతులు రెండు అందినాయి. నా కథ, గేయము ప్రచురించినందుకు ధన్యవాదములు. నా స్నేహితులు చదివి బాగా ఉన్నాయని చెప్పారు. చాలా సంతోషమయినది.... తెలుగు జ్యోతిలో నా గేయము చూడగానే వచ్చిన ఆనందంతో వ్రాసాను.)

తెలుగు జ్యోతి తల్లి
తియ్యతియ్యని నవ్వులు
తరగని ఆనందాలు
తెచ్చింది ఇచ్చింది.

తెలుగు భాష అందాలలో
తిరిగి తిరిగి వ్రాయాలనే
తన్మయత్వపు జల్లులున్నాయని
తీపి తీపిగా చెప్పింది.

- పి. రాజ్యలక్ష్మి రంగారావు
*Madras, TN*

## ప్రకృతి

గాలికి తెలియదు దానివేగం
మనకి యిచ్చును పిల్లగాలి
నీరుకి తెలియదు దాని బరువు
మనకి తీర్చును తియ్యని దప్పిక
చెట్టుకి తెలియదు దాని సౌధము
మనకి వచ్చును దాని చల్లని నీడ
జోహారు, జోహారు, కమనీయమైన
ఈ ప్రకృతికి!!
ఏకమై కాపాడండి రమణీయమైన
ఈ ప్రకృతిని!!

—చలపతి మానికొండ
*Flushing, NY*

## టైం బాంబ్

జీవితం భవంతి లోపల
ప్రతి మనిషీ ఒక టైం బాంబ్
వత్తి ఎప్పుడో దూరంగా అంటించబడే వుంది
మనిషి అంతస్థు లెక్కితున్నా
వడికెట్లు జారుతున్నా
వగరుస్తున్నా. విదురిస్తున్నా
బాంబుకు అమర్చిన గడియారం తిరుగుతూనే వుంది

## నిన్నటి బంగారం

నిరుడు నాటిన గింజొకటి
మట్టిగుట్టల మరుగుపడి
నేడు మొలచెను మొక్కగా
నేటి గింజల పోటీగా.

నిన్న కన్న కల ఒకటి
నేడు మెదలెను మనసులో
నేటికలలను తలదన్ని
వలలు పన్నెను నాతలలో.

నిన్నటి సూర్యుని వెలుగులో
నేలవాలిన నా నీడొకటి
నేడు నిలబడి నాతో ఏకమై
భావనల చేసె నాతో సాటియై.

నన్నాకర్షించి పరిగ్రహించిన
సౌందర్య మానస దర్పణంలో
ప్రతిబింబించిన నా మనస్సు
ఎదురుతిరిగి నాకు వర్ణించెను
తనుగన్న సౌందర్య విశేషం
స్మృతిపథంలో స్వర్ణకణిక
నిన్నటిరోజు బంగారం.

—పి.వి.జి.

## నేను ఈనాటి దాన్ని!

నాకు సౌగంధికా పుష్పం వద్దు
నేను ద్రౌపదిని కాను
నాకు సత్యవంతుడి ప్రాణమూవద్దు
నేను సావిత్రిని కాను
నేను సైరంధ్రినీ కాను
అవకాశాల బట్టి మరుగుజ్జులైపోయే
నలుళ్ళ కోసం
మరోసారి వరమాల పట్టుకునే
దమయంతినీ కాను

పావురాయి గూళ్ళల్లో
పడికట్టుగా కుక్కేసిన
రాణినీ దాసినీ సానినీ కాను
నేను రెక్కలు ముక్కలు చేసుకుని
శ్రమించి బతుకుతున్న దాన్ని
నేనొక కూలీని తల్లిని
కామ్రేడ్‌నీ మేధావిని
ఇంటా బయటా నిరంతరం
పోరాటంలో నిమగ్నమైనదాన్ని
నలిగిన దారిలోనే నడిచిపోకుండా
తలవంచి పోకుండా
కుతంత్రాలని గుర్తిస్తూ హెచ్చరిస్తూ
ముందుకు పోతున్న దాన్ని
నన్ను నేను జయించుకున్న దాన్ని !
నేను ఈనాటి దాన్ని !

## సృష్టి (పాట)

ఎవ్వాని చలువ? ఎవ్వాని వెరిమ?
దినరాజు కిరణాల పవలెంత వెలుగు
రేరాడు వెన్నెల్ల రేయెంత సొగసు
హేమంతమేమీ వాసంతమేమి
ఈగాలి ఈనేల ఈనీలిమబ్బు
ఎవ్వాని చలువ? ఎవ్వాని వెరిమ?

కనులార కనరాడు కాడందురేమొ
వేడ్కోలు వినలేడు లేడందురేమొ
ఈగాలి ఈనేల ఈనీలిమబ్బు
ఎవ్వాని చలువ? ఎవ్వాని వెరిమ?

సురగంగ గిరివీడి ధరనేల పారు
చిరుగింజ చివురించి సిరులేలచిందు
జడివానలేమీ వడగాడ్పులేమి
ఈ పూవులీపళ్ళు ఈవైరుపంట
ఎవ్వాని చలువ? ఎవ్వాని చలువ?

శిలకేమి చలనమ్ము లేడందురేమొ
వాదించి తర్కించి కాడందురేమొ
ఈపూవులీపళ్ళు ఈవైరుపంట
ఎవ్వాని చలువ? ఎవ్వాని వెరిమ?

పరికింప పసిగుడ్డు పడతౌట ఎట్లు
మరులొంది మరియొకని మాతవుట ఎట్లు
మదిరాక్షులేమీ ముదివగ్గులేమి
ఈ జననమీజన్మ మీ మరణహేళి
ఎవ్వాని లీల? ఎవ్వాని కేళి?

—కనకప్రసాద్
*Clemson, SC*

## జీవితం

కానే కాదిది రమ్యాతిరమ్యం
సుడిగుండాల పీట దీని నివాసం
చుక్కానిలేని నావలో దీని పయనం
రేపు తెలుసుకునేలోగా ముగిసే
ఓ క్షణం – జీవితం

లోతు తెలియని సంద్రం
రేవు తెలియని పయనం
లాగలేక లాగలేక మోసే శకటం
రగులుతున్న కారడవి చందం

క్షణ క్షణం చీకటివెలుగులు
జీవిత నాణానికి బొమ్మా బొరుసులు
క్షణమొక భంగురమని తెలిసి
చితికి చేరడమే ఈ జీవిత తుది
మజిలీ...

—ధనికొండ వెంకటేశ్వరి
*Hyderabad, India*

(మిత్రుడు డా. కుమారగిరి బ్రహ్మానంద నెహ్రూ జనవరి 13, 1992 రాత్రి నిద్రలో మరో లోకానికి వెళిపోయేడ్డ. అతన్ని చిన్నప్పట్నించీ జవహర్ అని పిలవడం అలవాటు. అతనికి ఈ ఉత్తరం. ఆ లోకానికి చేరవేసే శక్తి కేవలం సాహితీమిత్రులకే ఉంది. ఈ ఉత్తరాన్ని దయచేసి నా మిత్రుడికి అందజేయండి. *Thanks!*)

ఎందుకు వెళిపోయేవు నేస్తం
నువ్వు ప్రేమించిన వాళ్ళందర్నీ వొదిలి?
ఎవరి గురించీ ఎప్పుడూ నువ్వు
చెడుగా మాట్లాడలేదు.
ఎప్పుడూ సరసోక్తులే, ఛలోక్తులే!
నీ ఫోన్‌కాల్ కోసం
ఇంక ఎన్నాళ్ళు ఎదురు చూడమంటావ్?
నీకు మనుషులంటే ఎంత అభిమానం!
నువ్వు లేవంటే అది వెల్తికాదు
అగాధం
జవహర్‌లాల్ నెహ్రూ దేశానికెంతో
నువ్వు మాకందరికీ అంత అభిమానపాత్రుడివి
ఎవరికి ఉపకారం చెయ్యడానికి
వెళ్ళిపోయావ్?
ఇక్కడంతా ఏంకావాలి?
మళ్ళీ తిరిగొచ్చే చోటికి వెళ్ళావా?
తిరిగొచ్చీగలననే వెళ్ళావా?
ఉపకారానికి ఫలితం
ఎప్పుడూ అలోచించవు నువ్వు
ఇక్కడ నవ్వులకి కరువొచ్చింది
ఇక్కడ స్నేహానికి లోటొచ్చింది
ఒక్కసారి రాగలవా?
నువ్వెప్పుడూ నో అనవే!
ఇప్పుడేనా అర్థమైందా
అనుకోకుండా ఎంతదూరం వెళిపోయావో?
ఏంటి గురూ, సరేలే!
నీకు మాత్రం ఏంతెలుసు
ఎలాగో సర్దుకుంటాంలే
నువ్వేం బాధపడకు
నీ రూపంలో కాకపోయినా
మరేదో రూపంలో తిరిగొచ్చేసెయ్
అయినా నీకు వేరే చెప్పాలా
నువ్వేదో ఉపాయం ఆలోచించే ఉంటావు
నిన్ను మేం గుర్తుపట్టలేకపోయినా
మమ్మల్ని నువ్వు పలకరిస్తావు
మా సంగతి ఎలాగున్నా,
పూర్ణగార్నీ, మీ పాపనీ ఓదార్చు
ఎప్పుడో ఒకప్పుడు
ఎక్కడో ఒకచోట
మళ్ళీ మనం కలుస్తాం
ఈలోగా జరిగినవన్నీ
తలపోసుకు నవ్వుతాం
అంతవరకూ ఆడియోస్
టాటా
గుడ్ బై! — మరువాడ రాజేశ్వరరావు

*Summerdale, NJ*

(అన్నపూర్ణ నెహ్రూగారు పై గేయాన్ని నాకివ్వగా, పరదేశంలో మానవతకు ప్రతిరూపంగా ఎన్నో రీతులుగా సేవచేసిన ఆంధ్రునికి శ్రద్ధాంజలులతో దీన్ని ప్రచురిస్తున్నాను.................................కి.ర.)

# Dr. Komaragiri Brahmananda Nehru 



MEMORIAL SERVICE

Mary, Star of the Sea, Catholic Church
Freeport, Grand Bahama
Saturday, February 8th, 1992
at 4:00 p.m.

ఎంతో తక్కువ కాలంలో ఎన్నో కార్యాలను సాధించి మానవతకు,మానవ శ్రేయస్సుకు మానవ మేధస్సుకు ప్రతిరూపమైన కీ.శే. కుమారగిరి బ్రహ్మానంద నెహ్రూకు నివాళులనందిస్తు .... సహజీవులం.

He was born on 30th April 1947 to Sri. Komaragiri Rajeswara Rao and Smt. Komaragiri Kanakamma in a village called Calingapatnam in India. His father was a landlord and commissioner, and fought for the Independence of India. Dr. Nehru had four sisters and three brothers. He was the youngest son of the family. His father died of cancer when he was four years of age and his mother died in 1981.

He had completed his middle school in his native village and then moved to Visakhapatnam where he continued his education. He graduated from Andhra Medical College with a Bachelors degree in Medicine at an early age of 22. Two years later he was married to Annapurna in 1971

Dr. Nehru was always a very happy person. The name Brahmananda (means eternal happiness in Indian language), given to him by his parents, well depicts his character. With a smile always on his lips he was well liked by people throughout his life.

Until 1975 he worked as a community medical officer in India. Then he moved to Montego Bay, Jamaica, where he worked until 1978. In that short period he was promoted as the medical officer for St. James Parish hospital.

In May 1978 he joined the Ministry of Health, Bahamas. First he worked in Nassau and Abaco Islands and finally moved to Grand Bahama, where he served as the District Medical Officer for Hawksbill and East End until 1990.

Dr. and Mrs. Nehru were blessed with a beautiful daughter, Latha, in 1979.

Dr. Nehru was very actively involved as a medical officer in Hawksbill clinic and as a volunteer in many activities in Grand Bahama. He was the first doctor to start the Immunization clinic in Grand Bahama. Among the numerous clubs he served, the following are a few:

- Chairman of the Road Safety Committee
- Co-Chairman for the Grand Bahama Industrial task force
- Medical Advisor for Operation Hope
- Medical Advisor for Red Cross
- Medical Advisor for the Grand Bahama Children's Home and Exceptional Children.

He was awarded the Grand Bahama Chamber of Commerce "Distinguished Citizen Award" in 1986 which is very rare for a non-Bahamian.

Dr. Nehru's intention was to help people. He helped many people in different ways. Besides seeking medical help, people came to him or called him to tell their personal problems and seek his advice in getting jobs, transfers or to get things done.

Staying outside India, he took an active part as an alumni of his medical school. He kept close contacts with his medical college professors and colleagues. Recently, he was elected as the Treasurer of Andhra Medical College Alumni Association of North America (AMCANA). He was dear to friends and families in India, Jamaica, Bahamas and the United States.

Since the last four years Dr. Nehru had set his mind to upgrade his education. He obtained a Diploma in Child Health in 1989 from the University of Dublin, Ireland, and a Diploma in Pubic Health in 1990 from the University of London, United Kingdom.

# ఆదర్శనగరి – (పద్యకవిత)

కం. శ్రీమద్భారత భారతి
శ్రీమద్భావన వికాస శ్రేయస్మితమా
కామితదాయిని కరుణా
ధామమ్మును గల్గియున్న ధరణీమాతా!

కం. భారత ధాత్రికి దక్షిణ
భారతమే సామరస్య భావాంకురమై
కోరికలెల్లను దీర్చెడు
వారధిగా నిల్చెనిలను భాగ్యనగరమై.

తే.గీ. భాగమతి ప్రేమలో పుట్టె భాగ్యనగరి!
భావమతుల నీడన నిల్చె భాగ్యనగరి!
సకల మతసమ్మతమ్ముతో సౌరునిండి
హైదరాబాదులో నిల్చె హైందవమ్ము!

సీ. సకలమతాలను సమ్మేళనమొనర్చి
ఓర్మి చూపించెను "చార్మినారు"!
యవనరాజుల కీర్తి యావదాంధ్రము మెచ్చు
కల్కితురాయి "మక్కామసీదు"!
సజల స్నేహమ్ముతో సకల బాధలు దీర్చు
కమనీయమౌ ఊట "గండికోట"!
భారతావని కీర్తి బహుదేశములు మెచ్చు
మోహనారామమ్ము "మ్యూజియమ్ము"!

తే.గీ. కోటిభావాల పేట "గోల్కొండకోట"
రావుయై నిల్చు యువతకు "ట్యాంకుబండు"
తెలుగు ఉర్దూలనెల్లవైన కలికితనము
పరచుకొన్నది హైదరాబాదు నగరి

కం. బిర్లామందిరమున
దొర్లాడిన మనసులెల్ల దోబూచులతో
పైర్లవలె శిరసునూపుచు
బిర్లా ఘనకీర్తి మెచ్చు ప్రేమతోడన్

తే.గీ. కుతుబుషాహీల సాహితీకొలనులోన
మునిగి తేలె కవనలక్ష్మి తనివిదీర
వారి సాహితీ సామ్రాజ్య ప్రాభవమ్ము
హైదరాబాదు నగరికి మోదమొసగ

తే.గీ. పూర్వ ప్రాభవమ్ము నేడు పులుముకొనుచు
దివ్య సౌజన్యమూర్తియై దీప్తినొందె
సమత, మమతల మతములు సౌఖ్యమొసగ
పరిఢవిల్లెను "హైదరాబాదు" నగరి.

— శేషం సుప్రసన్నాచార్యులు
*Husnabad, AP*

(హైదరాబాదు నగర చతుశ్శతాబ్ది ఉత్సవాల సందర్భంగా తెలుగు విశ్వవిద్యాలయంవారు నిర్వహించిన "దక్కన్ యువకవితోత్సవ్" లో అవార్డుపొందిన పద్యాలివి.)

# అభయమీయరాదా

మాయామాళవగౌళ రాగం – ఆదితాళము

అభయమీయరాదా...నా భయము తీర్చరాదా...
అభయమచ్చి నా భయము తీర్చి ఈ
భవము బాపరాదా... ...।అభయ।

భోజ్యములిడలేదా...పాలు ఫలములనిడలేదా
మెప్పులేదు ఒక గుప్పెడటుకులపాటి చేయలేదా...? ...।అభయ।

పొంగలిడితిగాదా చక్కెర పొంగలిడితిగాదా
ఎంగిలిచేసిన పళ్ళూ మెతుకూ పాటి చేయలేదా...? ...।అభయ।

భజన చేయలేదా భక్తితో భజన చేయలేదా
నిజానికీ నేనజామిళునీ పాటి చేయలేదా...? ....।అభయ।

అనుజుబ్రోవలేదా దనుజుని తనుజు బ్రోవలేదా
భ్రాతృద్రోహి ఆరావణానుజుని పాటి చేయలేదా...? ...।అభయ।

కరిని బ్రోవలేదా మదకరిని బ్రోవలేదా
కామాదులు నను కబళించుచుండగ కదలవు మరియాదా...? ...।అభయ।

నేననగా ఎంత, నా తప్పులనగ ఎంత?
శిలువ వేసి హింసించినవారినె
క్షమించితివి గాదా
రాలరువ్వి రాకొట్టినవారినె
క్షమించితివి గాదా
హరా భవభయహరా మెహెరన
మొరాలించవేరా... ...।అభయ।

— మంత్రవాది శ్రీరామమూర్తి
*Edison, NJ*

NEHRU – CONCLUSION.

He resigned the District Medical Officer position with the Grand Bahama Government services in 1990, and worked at West-Bay Clinic Nassau, Bahamas, with Dr. Gay until April 1991.

In June 1991 he joined the Oklahoma Health Sciences Center to pursue a Master's in Public Health (M.P.H.). In this six months time he completed 15 credit hours and obtained straight A's. In one of his recent courses he got 100 out of 100. The medical school has sent his papers to be published in an International Medical magazine. The Professors sent this particular paper and got approval that he could go into the third year of residency program (two years exemption) in Industrial Medicine and were to inform him on the morning of 14th January. But unfortunately he did not wake up that morning to hear that news.

During the six months stay in Oklahoma City, he became very popular in the international students organization at the University and among the Indian community in the city. The number of people that attended his funeral shows what kind of person he was.

Dr. Nehru was never sick in his life. He never smoked and even gave up social drinking since the last ten years. He was very careful with his diet.

He had many ambitions in his life. He wanted to work to reduce the noise pollution and industrial pollution especially in the third world countries.

His wife, Annapurna, is a distinguished but quiet educator and worked as the Head of the Science Department at Hawksbill High School in Grand Bahama until December 1991. She wanted to upgrade her education while Dr. Nehru was at Oklahoma City and joined him on 23rd of December 1991.

On 13th January 1992, Dr. Nehru went to classes after Christmas break and came back home earlier at 4 p.m. They had a house guest that evening from Nassau, Bahamas and Dr. Nehru was up until 10 p.m. On the morning of the 14th his wife found him lying dead on his bed. The reason given for the death from the medical report was "Arteriosclerotic Disease", which never showed any symptoms before.

# UDUPI

**Authentic Indian Vegetarian Cuisine**

***A Full Service Restaurant***

1380 Oak Tree Road, Iselin/ N. Edison, NJ 08830

**Tel: (908) 283-0303 / Fax: (908) 906-6608**

## Catering Plan For Only $6.75 per person

(minimum 25) to include the following: (for a limited time only)

### APPETIZERS
(Select One)

- **Samosa** (1)
- **Mixed Pakora** (2)
- **Green Chilli Pakora** (1)
- **Idly** (1)
- **Medhu Vada** (1)

**Sambhar or Green Chutney**

### MAIN COURSE CURRIES
(Select Two)

- **Alu Mater**
- **Chana Masala** (Chole)
- **Alu Gobhi**(seasonal)
- **Bhindi Masala**(seasonal)
- **Mutter Paneer** *
- **Palak Paneer** *
- **Jal-Farezi**
- **Vegetable Korma**
- **Bengan Masala**
- **Malai Kofta**
- **Shahi Paneer** *
- **Rajma**
- **Dum Aloo**

* 50 ¢ extra

### VEGETABLE PULLAV & ROYAL DAL

### INDIAN BREADS
(Select any combination - One per person)

- **Naan**
- **Plain Paratha**
- **Poori**

### DESSERTS
(Select One)

- **Ras Malai** (1)
- **Gulab Jamun** (1)
- **Payasam / Kheer**
- **Gajar ka Halwa**

### MAKE YOUR OWN CUSTOM MENU (Per Person)

**To the above price add:**

| | |
|---|---|
| Additional Appetizer | 65¢ |
| Additional Curry | $1.35 |
| Additional Paneer Curry | $1.85 |
| Additional Desserts | 65¢ |
| Additional Bread | 75¢ |

**For Further details contact: Kusum Jain**

- All Prices are based on Pick-Up at Udupi. Delivery is available upon request.
- 50% advance and five (5) days notice required.
- Addition or deletion is allowed three (3) days prior to pickup date only.
- Jain Food is available without Onion & Garlic upon request.
- Prices are subject to change without notice.
- We also prepare Dosa or Uthappam at your premises.
  Rates: $100 Setup charge
  $20/Hr for cook and help (Minimum 2 hrs.)
  $2.00 / Dosa or Uthappam

**MATRIMONIALS....JULY 1992**

**M92052903:** Parents invite correspondence from Naidu boys who asre Engineers or Doctors for their daughter, 26 yrs. MBBS & US Citizen. Send your response to the following addr.

**M92063002:**Correspondence invited from Andhra Brahmin girls for M.B.A., M.S., 5'7", 35 yrs. old, expecting greencard in few months. Pl. call (203) 445-6983.

**F92063702:** Telugu parents from Kapu community seeking suitable match, below 30 yrs. preferably working orstudying medicine or engg. for their daughter aged 24, ht 5'5", Permanent Resident of US studying BS. Send particulars with phot to Sekhar, 64 Cooks Ct., Waterford, NY 12188.

**F92063802:** Brother invites alliance from doctors for his 24 yrs. old sister working as a senior consultant (Computer Professional) Pl. contact (216) 779-4963 or (614) 864-7252 .

**F92063902:** Correspondence invited for sister, Andhra Brahmin, 29, extremely beautiful, widow with daughter age 5, prospective immigrant, computer background, no bars. Pl. write to following address.

**F92064002:** Alliance invited from well settled Green Card Arya Vysya boy for a well settled girl with canadian citizenship. Graduate of Accounting. Attractive, fair, age 27yrs. ht. 5'5", Swagotram-Mashantakual. Please call or fax:Tel 971 - 4- 281595, Fax: 971-4-273475. Dr. S.K. Ramesh, P.O. Box 4545, Dubai, UAE

Parents invite correspondence from brahmin professionals for their daughters

**F9206412:** 23yrs, Graphic Arts BS, citizen.

**F9206422:** 22 yrs. Masters with English as Special language. Pl. call (203) 562-6399.

**F9207431:** Alliance for a fair, slim,42, never married Telugu Brahmin Niyogi professional. Approved fpr PR. Only Hindu CIT/PR professionals to apply. Pl.w.t. Anasuya Saidapet, 200 Beech Apartments #13, Auburn, AL 36830-7330

**F9207441:** Groom for Dravida Brahmin Bride (34 yrs.), educated, social mixer, home loving, Subsects no bar. P.w.r.t address below.

**F9207451:** Groom for a 25, MD (OB & G) DGO, in Bombay, Fair, Slim, 5'4", Bharadwajasa Niyogi, w.t. address below.

*******************************

Matrimonial enquiries and Info. 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent so that we can forward to the advertiser. **Please note that neither TFAS, Telugu Jyothi nor any of its members are responsible for any consequences arising out of this column.**

*******************************

For members of TFAS of good standing (for their immediate family like brothers, sisters daughters and sons) the matrimonial ad will appear for three consecutive times free of charge. If they would like to continue the ad for three times in a batch (any number of1 batches allowed) a written request has to be made. This is only to avoid repetition for a longer period of time. For non-members, the ad donation is $5 per insert. **We request the members not to insert on behalf of not-immediate family members. Please request them to become members.**

*******************************

**Coding: 1st ltr. M or F. Next two digits: Month in which the ad appeared first. Next two digits: Serial Number, Next digit: No. of times appeared.**

*******************************







**• 22 kt. GOLD SETS**

EXCLUSIVELY DESIGNED With.

- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

**24 kt. GOLD BANGLES,**
**• CHAINS, COINS etc.**
**• PEARLS • CORAL**
**• JADE • GARNET**
**• CRYSTALS etc.**

**• FASHION JEWELRY SETS**
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

**CORAL & JADE NOVELTY INC.**
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154



## Viswam Financial Services

*Thoga Viswam*

826 Inman Avenue
Edison, NJ 08820

(908) 396-4860
(908) 530-9312

25 Mechanic Street
Red Bank, NJ 07701

*Our Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer ) quality **Professional, Financial, Investment and Insurance** Services.

We are associated with the **Northwestern Mutual Life** and a large number of other *Quality* Insurance Carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

*Life Insurance
*Insured Savings Plan
*Disability Income Plan
*Children's Education Plan
*Health Insurance Plan
*Visitors' Medical Insurance

**INVESTMENT PRODUCTS**

*Money Market Funds
*Stocks & Bonds
*Mutual Funds
*Zero Coupon Bonds
*C.Ds

**RETIREMENT PLANS**

*IRA and Keogh Plans
*Pension Plan
*Profit Sharing Plan
*401(k) Plan
**Annuities**
*Funding Options*
- Securities and CDs

- **You can call us with complete confidence that you are getting the best.**
- **Our mission is to enhance the overall financial well-being of our clients.**



# చదువుకున్నమనిషి

-హాసన్

"చలి బాగా తగ్గింది" అతను అన్నాడు.

"అవును" అంది ఆమె.

ఫిబ్రవరి నెలలో ఒకానొక రాత్రి పది గంటలప్పుడు.

మబ్బులు లేని ఆకాశం ఎండిపోయిన ఎడారి భూమిలాగా వుంది. నక్షత్రాలు ఇసుక రేణువుల్లా మెరుస్తున్నాయి.

స్టేషన్ రోడ్డులో పక్క పక్కనే నడుస్తున్న వాళ్ళిద్దర్నీ రెండడుగుల దూరం వేరుచేస్తోంది.

మూసివున్న స్టేట్ బ్యాంక్ తలుపుల ముందు సెక్యూరిటీ గార్డు సిగరెట్టు వెలిగిస్తున్నాడు.

బ్యాంక్ ఎదురుగా రెండు ఓకి చెట్లు తెల్లగా విచ్చుకున్న పూలతో ఆ మసక చీకట్లో విచిత్రంగా నిలబడి వున్నాయి.

ఇద్దరి మధ్య క్రమంగా గూడుకట్టుకుంటున్న నిశ్శబ్దాన్ని చీలుస్తూ, అతను చిన్నగా దగ్గాడు.

ఆమె తలతిప్పి అతని వైపు చూసింది. రహదారి బంగళాలోని లైట్లు ఆమె కళ్ళలో ఘమక్ మని మెరిశాయి.

"ఎక్కడైనా జాబ్ చేస్తున్నారా?" అడిగింది ఆమె.

"లేదు" అన్నాడు.

అలా అంటున్నప్పుడు, అతని చూపులు రోడ్డు మీద నించి, ఎడమ చేతిలోని గోధుమ రంగు కవరు మీద ఒక్క క్షణం పాటు నిలిచాయి. అతని ఆలోచన ఆ కవర్లోని డిగ్రీ సర్టిఫికెట్ వైపు వానపాములా చిన్నగా కదిలింది.

"మీరో...?" అన్నాడు.

"నేనా!...చీరాలలో కాన్వెంట్ టీచర్ని..."

"రోజూ వెళ్ళి వస్తుంటారా?"

"ఊ...! ఇవాళ పాసింజర్ అందలేదు. లేకపోతే ఎనిమిదికే వచ్చేదాన్ని...ఇలా హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌లో రావడం మొదటిసారి. .

బాగా రాత్రయింది..." అంటూ గుర్తు రాకూడనిది ఏదో ఆ క్షణంలో గుర్తుకివచ్చినట్టుగా చట్టున మాటలు ఆపేసింది.

రెండు రిక్షాలు పోటీపడుతూ దాదాపు వీళ్ళని రాసుకుంటున్నట్టుగా వెళ్ళాయి.

ఆమె చప్పున అతని వైపుకి జరిగింది. అతని చేతికి చీర చెంగైనా తగిలిందో? లేదో? సరిగా, తెలీలేదు.

"వెధవ రిక్షాలు..." అంటూ తప్పేమీ చేయని దానిమల్లే అతని ముఖంలోకి చూసింది.

"అవును" అన్నాడు అతను.

ఇద్దరూ మళ్ళీ నడవడం మొదలుపెట్టారు.

పక్కనే వున్న సినిమా హాల్లోంచి డ్యూయెట్ వినిపిస్తూ, ఆగిపోయి, అంతలోనే ఎవరో ఫైట్ చేసుకుంటున్నట్టుగా శబ్దాలూ, సంగీతం మొదలయ్యాయి.

దక్షిణపు గాలి వుండుండి విసురుగా వీస్తోంది.

ఉన్నట్టుండి "ఏంటన్నారూ...?" అని అడిగాడు అతను.

అతన్ని కొంచెం ఆశ్చర్యంగా చూస్తూ!

"ఏమీ లేదు..." అంది ఆమె.

సద్దాం హుసేన్, గల్ఫ్ యుద్ధం, నక్సల్స్ కిడ్నాప్‌లూ, కూలిన కలలూ, ఓడిపోయిన జీవితాలూ, నిరుద్యోగం, దారిద్ర్యం...ఇన్ని వుంటే, ఏమీ లేకపోవడం ఏంటి? అర్థం లేకుండా అని అనిపించింది అతనికి.

"మీరు కూడా...చీరాల నించేనా?" అడిగింది ఆమె.

"కాదు...మరే...చిన్న అప్లికేషన్ ఫారం... హైదరాబాద్‌లో ఏదో కంపెనీలో ఖాళీలున్నాయని తెలిసింది...ఆర్.యమ్.ఎస్.లో పోస్ట్‌చేసి" పొడిపొడిగా అంటూ ఆమెవైపు ఒకసారి చూసి-తలదించుకున్నాడు.

"ఎల్.ఐ.సి.లో ఉద్యోగాలున్నాయట. అప్లై చేయక పోయారా?" అంది ఆమె.

"ఏజ్ బార్ అయింది లెండి..."

నవ్వటానికి విశ్వప్రయత్నాలూ చేసి, చాత కాక, గొంతు సవరించుకున్నాడు అతను.

ఆమె చిన్నగా నిట్టూర్చిందేమో అనిపించింది.

శివరాత్రి కోసం శివాలయాన్ని సున్నాలూ అవీ కొట్టి శుభ్రం చేస్తున్నారు. కొత్తగా కట్టిన ఆంధ్రా బ్యాంక్ బిల్డింగ్ మెట్ల మీద బిచ్చ గాళ్ళూ, దిక్కులేని వాళ్ళూ నిద్రపోవడానికి ఉపక్రమిస్తున్నారు. లారీ ఆఫీస్ ముందు ఎవరో పెద్దగా అరుచుకుంటున్నారు.

అతను ఏదో చెప్పడానికన్నట్టుగా గొంతు సవ రించుకున్నాడు. ఆమె తన చేతిలోని హేండ్ బ్యాగ్‌ని ఒకసారి చేత్తో తడిమి చూసుకుంది.

"ఇందాక, మీ నాన్న ఏం చేస్తారని చెప్పారూ" అని అడిగాడు.

అప్పటిదాకా వీస్తున్న గాలి ఎందుకో సంకో చిస్తున్నట్టుగా హఠాత్తుగా స్తంభించింది.

"మా నాన్నా? ఎలిమెంటరీ టీచర్‌గా చేసి రిటైర్ అయ్యారు. ఎందుకలా అడిగారు?" అంది.

"ప్చ్...ఏం లేదు" అన్నాడు అతను.

ఇద్దరి మధ్యా ఒక విధమైన వ్యధాపూరిత వాతావరణం క్రమంగా బరువెక్కుతున్నట్టుగా అనిపించింది.

భావనారాయణ స్వామి గుడి, గాలి గోపురం మీద పావురాలు అరుస్తున్నాయి.

అజంతా బుక్ స్టాల్ అరుగుల మీద ఎవరో కూర్చుని చిన్నగా మాట్లాడుకుంటున్నారు.

రోజూ రాత్రిళ్ళు రోడ్ల మీద నిలబడి ఎవరో పోయినట్టుగా పెద్దగా ఏడుస్తుండే పిచ్చిది, నడి రోడ్డు మీద నిశ్శబ్దంగా నిలబడి వుంది.

అతనికి ఈ నడక గమ్యం లేకుండా ఎక్కడికో తీసికెళ్తున్నట్టుగా అనిపించింది.

చిత్రంగా-అదే క్షణంలో ఆమెకి కూడా సరిగ్గా అలాగే అనిపించింది.

రెండు వీధి కుక్కలు ఒకదాంతో ఒకటి పోట్లాడుకుంటూ, అతని దగ్గరగా వచ్చాయి. అతను కొంచెం ఉలికిపాటుతో, పక్కన ఆమెకి దగ్గరగా జరిగాడు. ఆ కుక్కలు అరుచుకుంటూ వెళ్ళిపోయాయి. అతను ఎప్పట్లాగానే దూరం జరిగాడు.

"భయపడ్డారా?" అడిగింది ఆమె.

ఆ మాటకి అతను వింతగా చూశాడు ఆమెని.

వీధి లైటు కాంతిలో ఆమె చెవికి ఊగుతున్న గిల్టు లోలకు క్షణం పాటు మెరిసింది.

"భయం...!!" తనలో తాను అను కున్నట్టుగా చిన్నగా గొణిగాడు.

"బ్రతుకు కన్నా భయపెట్టేదీ, బాధపెట్టేదీ...ఈ లోకంలో వేరేదీ వుంటుందనుకోను..." అన్నాడు.

తర్వాత ఏదో ఆలోచిస్తూ రోడ్డు మీదకి చూపుల్ని నిలిపాడు.

అతనన్న ఆ మాటలకి ఆమె వెన్ను క్షణంలో వెయ్యో వంతు జలదరించింది. మెరుస్తున్న ఆమె కళ్ళలోంచి పొగలాంటి గతంలాగ, దుఃఖంలాగ, చేతులు మారి కనిపించని తీరంలోకి జారుకున్న జీవితంలాగా...ఏదో...మరేదో...విడివిడి ఎక్క డికో వెళ్ళిపోయినట్టుగా అనిపించింది.

"జీవితం..." కసిగా అంది.

అతను ఆమె వైపు కళ్ళ చివర్ల నించి అనుమా నాస్పదంగా చూశాడు.

తడి ఆరిపోయిన ఆమె కళ్ళు రగులుకుంటున్న నిప్పుల కుంపట్లలాగ మెరుస్తున్నాయి.

ఆమె తన చేతిలోని హేండ్ బ్యాగ్‌ని మళ్ళీ ఒకసారి తడిమి చూసుకుంది.

"నాన్న రిటైర్ అయి పదిహేనేళ్ళు దాటింది. తర్వాత వచ్చిన కాస్తా కూస్తా గ్రాట్యుటీని అక్కయ్య పెళ్ళి తినేసింది. చేతికి వచ్చే పెన్షన్ కనీస అవసరాలకి కూడా సరిగా చాలదు. ధరలు చూశారుగా. ఎలా పెరిగిపోయాయో" అంది అతనివైపు చూస్తూ.

"అవును..." అన్నాడు.

"తమ్ముడేమో పదో క్లాసుకి వచ్చాడు. ఎదిగి వచ్చిన చెల్లెలు. మూడేళ్ళ క్రితం నాన్నకి పెరాల సిస్ వచ్చి కుడికాలూ, చెయ్యీ చచ్చుపడి పోయాక నాకీ టీచర్ పనిలో చేరడం...తప్పలేదు... అమ్మేమో పెళ్ళిళ్ళకీ, వాటికీ వంటలు చేస్తుం టుంది...నేనేమో ఇలా...మా నాన్నేమో అలా...పెళ్ళవగానే మమ్మల్ని మా దోవన వదిలి వెళ్ళిన మా అక్కయ్య సరేసరి...ఇంతే"

గొంతులో ఏదో అడ్డుకున్నట్లయి ఆమెకి పొలమారింది.

"మీరు ఎనభైలో ఇంటర్ చదివారు కదూ" అని అడిగాడు అతను.

"అవును...ఇంటర్‌తోటే ఆపేశాలెండి. ఆర్ట్స్ కాలేజీలో చదివేటప్పుడు మీరు కూడా నాకు బాగా తెలుసు. డిగ్రీ పూర్తిచేశారా?"

"ఆ!...బి.ఎ..." అంటూ చిన్నతనంగా, ఏదో తప్పుచేసినట్టుగా అనిపించి, తలదించు కున్నాడు అతను.

ఏదో కలలోకి వెళ్ళినట్టుగా-శిథిలమైన ఎప్పటి ఆనందాన్నో, జ్ఞాపకాల్నో మళ్ళీ అతి కష్టం మీద గుర్తుచేసుకుంటూ,

"అప్పటి రోజులు...బాగుండేవి...ఆ సరదా, స్నేహాలు, నవ్వులూ...ఏమీ తెలిసేది కాదు..." అతని వైపు చూస్తూ అంది ఆమె.

"అవును" అన్నాడు ఏ భావమూ లేకుండా అతను.

"మీరు...అప్పుడు బెస్ట్ స్పోర్ట్స్‌మెన్ కదూ. ముఖ పరిచయం వుంది కానీ ఎప్పుడూ మాట్లాడుకోలేదు మనం" అంది ఆమె.

ఆ క్షణాన అతనికి హఠాత్తుగా మున్సిపాల్టీలో పనిచేసి రిటైరయిన కళ్ళు కనిపించని తండ్రీ, కిడ్నీ ట్రబుల్‌తో బాధపడే తల్లీ, పెళ్ళయిన రెండో నెల్లోనే తండ్రితో పేచీ పెట్టుకుని, ఈ ఊరి నించే ట్రాన్స్‌ఫర్ చేయించుకుని వెళ్ళి పోయిన అన్నయ్య, మాటి మాటికీ డబ్బుల కోసం వచ్చే అక్కయ్య, ఆమెని అలా పంపించే బావగారూ...గుర్తొచ్చారు.

కాసేపైనా ఆనందాన్నిచ్చే జ్ఞాపకాల్నీ, ఆలో చనల్నీ-ఊపిరి నిండా నింపుకోనీకుండా వీళ్ళందరూ ఇప్పుడే ఎందుకు గుర్తు రావాలి 'ఛీ' అనిపించింది అతనికి.

ఉన్నట్టుండి ఎడమ చేతిలో ఉన్న కవర్లో డిగ్రీ సర్టిఫికెట్ బరువుగా అనిపించింది.

దారి పక్కన కిళ్ళీ బంకు దగ్గర ఇద్దరు కుర్రాళ్ళు సిగరెట్ తాగుతున్నారు.

అతని నాలుక పీకినట్లయింది. సిగరెట్ ముఖం చూసి ఎన్నాళ్ళయిందో అనిపించింది.

ఆమె నడుస్తూనే హేండ్ బ్యాగ్‌ని ఒకసారి తడిమి చూసుకుంది.

ఆంజనేయస్వామి గుడి దగ్గర ఇద్దరు బిచ్చ గాళ్ళు చిల్లర డబ్బుల్ని లెక్కపెట్టుకుంటూ పంచుకుంటున్నారు.

అతడు - వాళ్ళ చేతుల్లో శబ్దం చేస్తున్న నాణాల వైపు అదోలాంటి కసితో, పగతో నిస్సహాయంగా చూశాడు.

అదే క్షణంలో ఆమె కూడా అలానే చూసి, అతడి ముఖంలోకి చూసి తల దించుకుంది.

అతను అప్రయత్నంగా పాంట్ జేబులో చెయ్యి దూర్చాడు. చేసే చేసీ, కనీసం బంట్రోతు ఉద్యో గాన్నైనా పొందలేక, క్షణక్షణం చస్తూ, నిస్సహాయ నిరాశలో మెడ దాకా కూరుకుపోయి, 'జీవం' అనేది పూర్తిగా ఎండిపోయిన తన దౌర్భాగ్యపు జీవితం లాగా... జేబు కూడా ఖాళీగా బావురు మంది.

హోటల్ ముందు మెర్క్యురీ లైటు తెల్లగా వెలుగుతోంది.

ఎవరింట్లోంచో "నన్ను చూసి నవ్వుకున్నా చిత్రమే అది చిత్రమే" అనే పాట వినిపిస్తోంది.

ఆమెకి ఏదో గుర్తొచ్చినట్లయి-

"మీకు... పెళ్ళయిందా?" అని అడిగింది.

"పెళ్ళా? నా బ్రతుక్కి అదొక్కటే తక్కువ" అతనన్నాడు.

అలా అంటున్నప్పుడు - గుండెని క్షణం పాటు పట్టుకుని పిండేలాంటి నవ్వు అతని పెదాల మీద శోక గీతంలాగా నాట్యం చేసింది.

ఆమెకి ఎందుకనో తను వేసిన ప్రశ్న తనకే అసందర్భంగా అనిపించింది.

మళ్ళీ ఏదో అనబోయింది. ఆగిపోయింది. అనాలనుకున్న మాట ఆవులింతగా రూపాంతరం చెందింది.

"మీకు అయిందా?" అతనడిగాడు. ఆ ప్రశ్న, సమాధానం ముందే తెలిసినప్పటికీ మొక్కుబడిగా అడిగే ప్రశ్న లాగా- ఒక రకంగా

అతని గొంతులో ధ్వనించింది.

"పెళ్ళి... నేను కూడా పెళ్ళి చేసుకుని మా అక్కలాగా వెళ్ళిపోతే... మంచంలో వున్న నాన్న... పెళ్ళికెదిగిన చెల్లెలు... తమ్ముడు... అమ్మ... వీళ్ళు... వీళ్ళు...." అంటూ మధ్యలోనే మాటలు ఆపేసింది.

అప్పుడు ఆమెకి భవిష్యత్ అంటే భరించలేని భయం, తన బ్రతుకుని తరచి చూసుకుంటుంటే బాధ, దుఃఖం కలిగాయి.

కోర్టు బిల్డింగ్స్ చీకట్లోకి జారుకుంటున్నాయి.

"జీవితం..." పళ్ళు పటపటా కొరికాడు అతను.

నడుస్తూ వుంటే నాలుగు రోజుల్నించి మోకాలు నొప్పిగా వుంది. ఇరవై ఎనిమిదేళ్ళకే యవ్వనం శలవు తీసుకుపోతూ మిగులుస్తున్న కీళ్ళ నొప్పులేమో అనిపించింది.

అగ్రికల్చరల్ కాలేజీ వెనక నుంచి అర్ధ చంద్రుడు ఉదయిస్తున్నాడు.

దూరంగా ఎయిర్‌ఫోర్స్ ట్రక్ స్టార్ట్ అయి వెళుతోంది.

"మీది పర్మనెంట్ పోస్టేనా?" అడిగాడు.

"పర్మనెంటా?... అయ్యో రామ. ఇది మూడో ఉద్యోగం..." ఆమె పల్చగా నవ్వినప్పుడు తెల్లటి పలు వరస కనిపించింది.

"ఎక్కడన్నా జాబ్ కోసం ట్రై చేయక పోయారా"

